RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 368 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 27 గురువారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# గచ్చిబౌలి భూమితో హెచ్‌సీయూకు సంబంధం లేదు

**రాష్ట్రంలో ఏ మంచి పని చేపట్టినా దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారు**
**ఫోర్ బ్రదర్స్ సిటీ కాదు.. ఫోర్ క్రోర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ సిటీ**
**అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, మార్చి 26 (నగరనిజం) : రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు నిర్మించాలా వద్దా.. అభివృద్ధి కోసం భూములు సేకరించాలా వద్దా.. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా అని సీఎం ప్రశ్నించారు.కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్‌హౌస్‌కు డైరెక్టుగా కాలువలు తీసుకెళ్లింది ఎవరని నిలదీశారు. బుధవారం ముఖ్య మంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ, 25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారని.. ఆ భూమితో హెచ్‌సీయూకి ఎలాంటి సంబం ధంలేదని తెలిపారు. ఇప్పటివరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేసు గెలిచి భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు.అయితే ఆ భూమిలో గుంట నక్కలు ఉన్నాయని.. ఆ గుంట నక్కలకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తు న్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నామని తెలిపారు. ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచి చేస్తుందని ప్రశ్నించా రు. దీనిపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని స్పీకర్‌ను కోరారు. అప్పుడే ప్రజలకు నిజాలు తెలుస్తాయన్నారు. దేశభద్రతకు సంబంధించిన రాడార్ కేంద్రానికి పరిహారం తీసుకుని వ్యక్తిగత అజెండాతో తొమ్మిదేళ్లు కొర్రీ వేస్తే తాము అధికారంలోకి వచ్చాక అనుమతులిచ్చామని, ఆర్‌సీఐ లీజు విషయంలోనూ ఇలాగే జరిగిందన్నారు. దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా దేశభద్రత విషయంలో రాజీ పడకూడదని తెలిపారు. కంటోన్మెంట్ వద్ద ఎలివేటెడ్ కారిడార్‌కు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం అనుమతులిచ్చిందన్నారు.

**ఫోర్ క్రోర్ తెలంగాణ బ్రదర్స్ అండ్ సిస్టర్ సిటీ..**

తెలంగాణ భవిష్యత్ కోసం తాము ఫోర్త్ సిటీని తలపెడితే ఫోర్ బ్రదర్స్ సిటీ అంటూ కొందరు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని.. అది ఫోర్ క్రోర్ తెలంగాణ బ్రదర్స్ అండ్ సిస్టర్ సిటీ అంటూ సీఎం భాష్యం చెప్పారు. మేం 'తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నాం.. మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం. మీ కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోం.అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి. పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప.. ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదు' అని స్పష్టం చేశారు. మల్లన్న సాగర్‌లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసులు వేయించిందే బీఆర్‌ఎస్ వాళ్లని సీఎం విమర్శించారు. కేసులు వేసిన వారిని పార్టీలో చేర్చుకున్నది వాళ్లేనని అన్నారు.

**ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు..**

రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారని.. కానీ ఏ చిన్న సంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని సీఎం అన్నారు. నడిబజారులో న్యాయవాదులు వామన్‌రావు దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదన్నారు. వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని తెలిపారు.గత పాలనలో సింగరేణి కాలరీలో 6 ఏళ్ల చిన్నారిపై అత్యాచారం చేస్తే కనీసం ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. జూబ్లీహిల్స్ పబ్‌లో అప్పటి ఎమ్మెల్యే కుమారుడు అఘాయిత్యానికి పాల్పడితే చర్యలే లేవన్నారు. మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందని గుర్తు చేశారు. బాధితులపై సానుభూతితో ఉండి నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలని, అదే విధంగా తమ విధానం ఉంటుందని పేర్కొన్నారు. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారని.. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని దురుద్దేశంతో మాట్లాడుతున్నారని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉందని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించబోదన్నారు. అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాన్ని విమర్శించారు.

15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నామని... అప్పుడే మీకు అంత అసహనం ఎందుకని ప్రశ్నించారు. కడుపునిండా విషం పెట్టుకుని ఎందుకు మాట్లాడుతున్నారంటూ ప్రతిపక్ష బీఆర్‌ఎస్‌ను దెబ్బిపొడిచారు. ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని.. ఆ విధంగా తమ ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని కోరారు. బీఆర్‌ఎస్‌లో వాళ్ల మధ్య పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తల నొప్పిగా మారుతోందన్నారు. పార్టీలకతీతంగా ఎమ్మెల్యేలు ఎవరైనా సరే ముఖ్యమంత్రిగా తన దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. చివరకు గజ్వేల్ ఎమ్మెల్యే వచ్చినా.. ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. 'మంచిని మంచి అంటాం.. చెడును చెడు అంటాం.. మాకు చెడు ఆలోచనలు లేవు.మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు. మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదు.. డాంబికాలతో మేం బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదు. చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం అనే విధానంతో బడ్జెట్ ప్రవేశపెట్టాం. ఆర్థిక మంత్రి భట్టి ప్రవేశపెట్టిన బడ్జెట్ 95 శాతం నిజం కాబోతుంది' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సిట్**

ఆన్‌లైన్ యాప్స్, ఆన్‌లైన్ రమ్మీ, ఆన్‌లైన్ బెట్టింగ్స్, డిజిటల్ బెట్టింగ్ గేమ్స్‌పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో బుధవారం శాంతిభద్రతల అంశంపై ఆయ న సమాధానమిచ్చారు. కేవలం ఈ యాప్‌లకు ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని.. పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ (సిట్) టీమ్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షం గా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న రెండేళ్ల శిక్ష సరిపోదని, అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. డిజిటల్ ప్లాట్‌ఫాం గేమింగ్‌పై తాము అత్యంత అప్రమత్తంగా ఉంటామని స్పష్టంచేశారు.వ్యసనాలకు తె లంగాణలో



తావులేదన్నారు. రాష్ట్రం లో గుట్కాపై నిషేధం విధించినా విక్రయాలు జరుగుతున్నాయని వీటి పై మరింత కఠినంగా ఉంటామన్నా రు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ యాప్స్‌పై చర్యలు లేవని.. ఇప్పుడు అలాంటివి నడవబోవని మీ వాళ్లకు చెప్పండంటూ బీఆర్‌ఎస్ సభ్యులపై సీఎం ఎదురుదాడి చేశారు.

**ఉప ఎన్నికలు రావు..**

గతంలో పార్టీమారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా ఉప ఎన్నికలు రాలేదని.. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తా యని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు తామూ ఆచరిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న కేసుపై తాను మాట్లాడేందుకు నిబంధనలు అంగీకరించవని తెలిపారు. ఉప ఎన్నికల విషయంలో సభ్యులెవరూ ఆందోళన చెందవద్దన్నారు.బీఆర్‌ఎస్ పార్టీ హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావని.. ఎన్నికలు వచ్చేది 2028 లోనేనని సీఎం అన్నారు. ఒకవేళ బీజేపీ వాళ్లు చెప్తున్న జమిలి ఎన్నికలు వస్తే గనుక మరో ఆరు నెలలు ఆలస్యం అయితే అవ్వవచ్చునని చెప్పారు. ఉప ఎన్నికలు రావని.. వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం లేదన్నారు. తమ దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే ఉంటుందన్నారు.రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి విద్య, ఉద్యోగ అవకాశాలను కల్పిం చాలని తాము ప్రయత్నిస్తున్నామని సీఎం చెప్పారు. ప్రతిపక్షానికి తాము సూచన చేస్తున్నామని.. వారిపై తమకు ద్వేషం లేదన్నారు. వారిని ప్రజలు ఎప్పుడో శిక్షించారని అన్నారు. వారిపై తమకు కోపం ఎందుకు ఉంటుంద న్నారు.ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ దాడులకు సమయం ఎక్కువ ఇవ్వవద్దన్నారు. క్షణికావేశంలో చేసే యాసిడ్ దాడుల్లాంటి ఆలోచనలతో అసెంబ్లీలో మాట్లాడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని.. ఎవరు మాట్లాడినా ఇలాం టి వాటిని నియంత్రించాలని సభాపతికి సీఎం విజ్ఞప్తి చేశారు.

# రుణమాఫీపై కేంద్ర మంత్రి వ్యాఖ్యలు కేటీఆర్ స్పందన

హైదరాబాద్, మార్చి 26 (నగరనిజం) : రుణమాఫీ విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణ రైతుల పరిస్థితిని ఎత్తిచూపినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్, రాష్ట్రంలో ఇప్పటికీ 30 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని గుర్తు చేశారు. రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, రైతుబంధు విడుదల ఆలస్యం అవుతున్నదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దశాబ్దం తర్వాత రాష్ట్ర రైతులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇక రాష్ట్ర బీజేపీ నేతలపై విమర్శలు చేసిన కేటీఆర్, వారు రైతులకు మద్దతుగా ఒక్క మాట కూడా మాట్లాడరని ఆరోపించారు. బీజేపీ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సిబ్బందిలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ తెలంగాణలో రుణమాఫీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో సగం రైతుల రుణాలు ఇప్పటికీ మాఫీ కాలేదని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రుణమాఫీ జరిగిందని చెబుతోందని ఆమె విమర్శించారు. బ్యాంకులు వన్ టైం సెటిల్మెంట్ కింద రుణాలను రద్దు చేయడంతో, రైతులు కొత్త రుణాలకు అర్హత కోల్పోతున్నారని స్పష్టం చేశారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.



# సిస్కో-యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మధ్య నైపుణ్య శిక్షణ ఒప్పందం



హైదరాబాద్, మార్చి 26 (నగరనిజం) : సాంకేతిక రంగంలోని ప్రముఖ సంస్థ సిస్కో తెలంగాణలో నైపుణ్య శిక్షణను మెరుగుపర్చేందుకు ప్రతిష్టాత్మక యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తో కలిసి పనిచేయనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో సిస్కో, స్కిల్స్ యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన సమావేశంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గయ్ డీడ్రిక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సిస్కో నైపుణ్య శిక్షణను విస్తృతంగా అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీతో పాటు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ తో కూడా వేర్వేరు ఒప్పందాలు చేసుకుంది. ఈ సమావేశంలో స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపుకు సమూల ప్రక్షాళన అవసరం "సీఎం రేవంత్ రెడ్డి"



హైదరాబాద్, మార్చి 26 (నగరనిజం) : విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యా రంగం ప్రతిస్పందించే విధానం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించినప్పుడే అవసరమైన మార్పులు సాధ్యమవుతాయని ఆయన తెలిపారు. శాసనమండలిలో విద్యా రంగంపై జరిగిన ప్రత్యేక చర్చకు సీఎం సమాధానమిచ్చారు. 2021 నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే గణాంకాలను సభ ముందు ఉంచుతూ, తెలంగాణ విద్యా వ్యవస్థలో ఏర్పడిన క్షీణతను వివరించారు. విద్యార్థులు కనీస ప్రాథమిక సామర్థ్యాన్ని కూడా ప్రదర్శించలేకపోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

**సమగ్ర విద్యా విధానం దిశగా**

విద్యా రంగాన్ని గాడిలో పెట్టేందుకు కేవలం నిధుల కేటాయింపులు సరిపోవని, సమాజం అంతా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. "ఇప్పటికైనా మేల్కొని విద్యా వ్యవస్థలో మార్పులు చేపట్టకపోతే, భవిష్యత్తు తరాలకు ద్రోహం చేసిన వారమవుతాం" అని హితవు పలికారు. సమగ్ర పాలసీ డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు అందరి సూచనలు, సలహాలు స్వీకరించాలని పిలుపునిచ్చారు.

**ఉద్యోగ నియామకాల వేగవంతం**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 10 వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసిందని, గతంలో పెండింగ్‌లో ఉన్న బదిలీలు, ప్రమోషన్లను పూర్తి చేసినట్లు సీఎం వివరించారు. అయితే, విద్యా ప్రమాణాల క్షీణతకు కేవలం ప్రభుత్వమే కాకుండా సమాజమంతా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు.

**నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

నేటి యువతలో నైపుణ్యాల కొరత అధికంగా కనిపిస్తున్న నేపథ్యంలో, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. మూస పద్ధతిలో కొనసాగుతున్న ఐటీఐలను అధునాతన సాంకేతికత కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 100 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

**క్రీడా రంగానికి ప్రోత్సాహం**

యువ క్రీడాకారుల పురోగతిని దృష్టిలో ఉంచుకుని ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే, కొత్తగూడెంలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని సీఎం వివరించారు. విద్యా రంగాన్ని సమూలంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమాజం కూడా ఇదే బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రియురాలిని హత్య చేసిన పూజారికి జీవిత ఖైదు



- నిందితుడు అయ్యగారి వెంకట సూర్య సాయికృష్ణ కు జీవిత ఖైదు తో పాటు 10 లక్షల జరిమానా విధించిన రంగారెడ్డి కోర్టు
- సాక్ష్యాదారాలను మాయం చేసేందుకు ప్రయత్నించినందుకు అదనంగా మరో ఏడేళ్ల జైలు శిక్ష
- పెళ్లయిన విషయాన్ని దాచిపెట్టి అప్సరను ప్రేమ పేరుతో ముగ్గులోకి దింపిన నిందితుడు సాయి కృష్ణ
- పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేయడంతో ప్రియురాలు అప్సరను శంషాబాద్ సమీపంలో హత్య చేసి సరూర్ నగర్ ఎస్ ఆర్ ఓ కార్యాలయం వద్ద పాచిపెట్టిన నిందితుడు
- 2023 జూన్ 6వ తేదీన ఘటన శంషాబాద్ లోని నర్కూడ వద్ద ఘటన
- పక్కా ఆధారాలతో నిందితుడు అయ్యగారి వెంకట సూర్య సాయికృష్ణ పై చార్జీ షీట్ నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు
- నేరం రుజువు కావడంతో నిందితుడికి యావత్ జీవ శిక్షతోపాటు 10 లక్షల జరిమానా విధించిన జిల్లా కోర్టు న్యాయమూర్తి జయ ప్రసాద్

రాజేంద్రనగర్, మార్చి 26(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో సంచలనం సృష్టించిన అప్సర దారుణ హత్య కేసులో పూజారి వెంకట సూర్య సాయి కృష్ణ కు న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 10 లక్షల జరిమానా విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ప్రియురాలిని అత్యంత కిరాతకంగా హత్య చేయడంతో పాటు సాక్షాదారాలను మాయం చేయడానికి ప్రయత్నించినందుకు గాను అదనంగా మరో ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయస్థానం బుధవారం నాడు సంచలన తీర్పు వెలువరించింది.మరోవైపు పక్కా ఆధారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా చేసిన శంషాబాద్ పోలీసులతో పోలీసులను న్యాయమూర్తి తో పాటు పోలీసు అధికారులు అభినందించారు.శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ దారుణ హత్యోదంతానికి సంబంధించి వివరాలు...పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లోని వెంకటేశ్వర కాలనీకి చెందిన నిందితుడు అయ్యగారి వెంకట సూర్య సాయికృష్ణ అలియాస్ పూజారి సాయికృష్ణ సరూర్నగర్ లోని బంగారు మైసమ్మ ఆలయంలో పూజారిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే ఇదే ఆలయానికి తరచూ వచ్చే కారుగంటి అప్సర (30) తో సూర్య సాయి కృష్ణ పరిచయం పెంచుకున్నాడు. అప్పటికే పెళ్లయి పిల్లలు ఉన్న విషయాన్ని దాచిపెట్టి ఏమీ ఎరుగని నంగనాచి లా అప్సరను ప్రేమ పేరుతో ముగ్గులోకి దింపాడు. పెళ్లి పేరుతో శారీరకంగా అనుభవించాడు. తీరా మోజు తీరాక అప్సరను వదిలించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో తనను పెళ్లి చేసుకోవాలంటూ అప్సర సూర్య సాయికృష్ణను నిలదీయడం మొదలుపెట్టింది. దీంతో ఎలాగైనా సరే అప్సర పీడ వదిలించుకోవాలని భావించిన వెంకట సూర్య సాయి కృష్ణ.... ఇందుకోసం పక్కా స్కెచ్ వేశాడు. పథకంలో భాగంగా 2023 జూన్ 3వ తేదీన తన కారు టీఎస్ 07, హెచ్ జె 2172 లో అప్సరను తీసుకొని శంషాబాద్ ప్రాంతానికి వచ్చాడు. ఈ మేరకు శంషాబాద్ మండలంలోని సుల్తాన్ పల్లి పరిసర ప్రాంతాల్లో చీకటి పడేదాకా అప్సరతో గడిపిన వెంకట సూర్య సాయికృష్ణ.... తిరుగు ప్రయాణంలో అప్పటికే తనతో వెంట తెచ్చుకున్న ప్లాస్టిక్ కవర్ తో అప్సర తలకు బిగించి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసేందుకు ప్రయత్నించాడు. అయితే అప్సర అపస్మారక స్థితికి చేరడంతో బండ రాయితో తలపై మోదీ అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని కారులో పెట్టుకొని సరూర్ నగర్ లోని ఇంటికి బయలు దేరాడు. రెండు రోజులపాటు మృతదేహాన్ని కారు డిక్కీ లోనే ఉంచిన కిరాతకుడు.... ఆ తర్వాత అప్సర మృతదేహం ఆనవాళ్లు లేకుండా చేయడానికి గాను సరూర్ నగర్ సమీపంలోని ఎస్ఆర్ఓ కార్యాలయం వద్ద గొయ్యి తీసి పాతి పెట్టాడు. ఆ తర్వాత ఏమీ ఎరుగని నంగ నాచిలా పూజారి వేషం వేశాడు. అయితే అప్సర కనిపించడం లేదంటూ ఆమె కుటుంబ సభ్యులు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సంచలన విషయాలను బయటపెట్టారు. నిందితుడు ఒక పథకం ప్రకారం ప్రేమ పేరుతో అప్సరను వంచించడంతో పాటు పెళ్లి చేసుకోమని





అడిగిన పాపానికి అత్యంత కిరాతకంగా హత్య చేసి ప్రభుత్వ కార్యాలయాల మధ్యన పాతి పెట్టడం అప్పట్లో సంచలనం సృష్టించింది. హత్య జరిగిన ప్రాంతం శంషాబాద్ పరిధిలో కావడంతో పోలీసులు ఈ కేసును శంషాబాద్ కు బదిలీ చేశారు. రంగంలోకి దిగిన శంషాబాద్ పోలీసులు లోతుగా విచారణ జరిపి నిందితుడు పూజారి వెంకట సూర్య సాయికృష్ణ ఆట కట్టించారు. అప్సర హత్యకు సంబంధించి పక్కా ఆధారాలు సేకరించిన పోలీసులు.... నిందితుడి పై ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో చార్జి షీట్ (అభియోగ పత్రాలు) దాఖలు చేశారు. వాదోపవాదాలు ముగిశాక నేరం రుజువు కావడంతో నిందితుడు పూజారి వెంకట సూర్య సాయి కృష్ణ (36) కు జీవిత ఖైదు తో పాటు 10 లక్షల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి వై జయప్రసాద్ సంచలను తీర్పు చెప్పారు. అంతేకాకుండా అత్యకు సంబంధించిన సాక్షాదారాలను చెరిపేసేందుకు ప్రయత్నించినందుకుగాను ఆధారంగా మరో 7 సంవత్సరాల కఠిన కారాగారి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

**● శంషాబాద్ పోలీసులకు అధికారుల ప్రశంసలు**

అప్సర దారుణ హత్య కేసు కు సంబంధించి పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా చేసిన అప్పటి శంషాబాద్ ఏఎస్ఐ రామిరెడ్డి, కానిస్టేబుల్ ఖాజా పాషా ను న్యాయమూర్తి జయ ప్రసాద్ తో పాటు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్ తో పాటు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి అభినందించారు.

# చండూర్‌లో 52 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





చండూర్ / నగర నిజం : చండూర్ మండల రెవెన్యూఅధికారుల (ఎం.ఆర్.ఓ.) కార్యాలయంలో 52 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను తహసీల్దార్ దశరథ నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మార్కెట్ ఉపాధ్యక్షుడు పోలు వెంకట్ రెడ్డి, తాజాగా మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షురాలు దోటి సుజాత వెంకటేష్ యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్, మాజీ సర్పంచులు నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య, బొమ్మరబోయిన సైదులు, భూతరాజు ఆంజనేయులు, పడసనబోయిన యాదయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, కదారి లక్ష్మణ్, ఇరిగి రాజు, మైపాల్ రెడ్డి, జూలురు వెంకటేశం, ఇరిగి వెంకటేశం, కన్నెబోయిన నాగరాజు, సంగేపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఈ పథకం ఎన్నో కుటుంబాలకు మేలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానికులు హాజరయ్యారు.

# కొండాపూర్ గ్రామపంచాయతీ సంత బజార్ వేలంపాట



- రూ, 63 వేల ఐదువందలు దక్కించుకున్న ఎం చంద్రారెడ్డి

నారాయణపేట,మార్చి 26, (నగరనిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సంత బజారు వేలం పాట కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సంత బజార్ వేలంపాట కార్యక్రమంలో ఎం చంద్రారెడ్డి, రాజు, పద్మన్న, ఎం. వెంకటయ్య నలుగురు పాల్గొన్నారు. కొండాపూర్ గ్రామపంచాయతీ సంత బజారు వేలంపాట ఎం. చంద్రారెడ్డి రూ, 63 వేల ఐదువందల రూపాయల కు ఇప్పించుకోవడం జరిగింది. కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి తో పాటు కొండాపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ కాలప్పలు హాజరయ్యారు.

# మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంటి పన్ను తగ్గించాలని మాజీ కార్పొరేటర్ల విజ్ఞప్తి

- ఇంటి పన్ను బకాయిలపై వడ్డీకి 90% మాఫీ కల్పిస్తూ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ తీసుకువచ్చిన మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు





మీర్‌పేట్ / నగర నిజం :మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్‌ను ఇటీవల మాజీ కార్పొరేటర్లు సిద్ధాల లార్డ్స్ బీరప్ప, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్ కలిసి ఇంటి పన్ను తగ్గించాలని కోరారు.వారు మాట్లాడుతూ, తాజాగా పెంచిన ఇంటి పన్ను భారం ప్రజలకు ఆర్థికంగా కష్టతరం అవుతోందని, పొరుగున ఉన్న జీహెచ్ఎంసీ, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ల కంటే మీర్‌పేట్‌లో అధికంగా ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కమిషనర్‌కు వివరించారు. ఉన్నతాధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి చొరవతో ఇంటి పన్ను బకాయిలపై వడ్డీకి 90% మాఫీ కల్పిస్తూ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే వడ్డీ చెల్లించినవారికి రాబోయే సంవత్సరపు పన్నులో సమన్వయం చేసేందుకు సిడిఎంఎ కార్యాలయం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయానికి సబితా ఇంద్రా రెడ్డికి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.మాజీ కార్పొరేటర్లు మాట్లాడుతూ, పెరిగిన ఇంటి పన్నును తగ్గించేందుకు ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పలు దఫాలుగా అధికారులకు లేఖలు రాశారని, త్వరలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గృహనివాసులకు ఊరట కలగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధర్మ బిక్షం వర్ధంతి సందర్భంగా సిపిఐ ఘన నివాళి




అబ్దుల్లాపూర్‌మెట్ / నగరనిజం : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కీత పనివాళ్ల సంఘం వ్యవస్థాపక కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతిని అబ్దుల్లాపూర్‌మెట్ మండల సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పాల్గొని ధర్మ బిక్షం విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ భూ పోరాటం ద్వారా వందలాది ఎకరాల సాగుభూమిని పేదలకు పంపిణీ చేసిన ధర్మ బిక్షం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన కమ్యూనిస్టు యోధుడని గుర్తుచేశారు. పేద విద్యార్థులకు స్వచ్ఛందంగా హాస్టల్ నిర్వహించి సేవలందించిన ఆయన ప్రజల మనిషిగా చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ తన ఆటపాటలతో కార్యక్రమంలో అలరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహ, కాటి అరుణ, వట్టి నవనీత, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు తైలి మధు, మండల పార్టీ నాయకులు పొన్నాల యాదగిరి, ఆమనగంటి వెంకన్న, డౌల రాములు, పుల్లయ్య, నిరంజన్, నాగవల్లి యాదగిరి, సాయిలు, చందన, సుజాత, సైదులు, వీరేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

- చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్



షాద్నగర్ ప్రతినిధి మార్చి 26 నగర నిజం ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, అన్నారు. నందిగామ మండల పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం, విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు ఆమె స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకొని దైవచింతన అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు బాలిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్ గౌడ్, చేగుర్ సింగిల్విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ సర్పంచులు రామన్న, వెంకట్ రెడ్డి, జెట్ట కుమార్, బండి రాజు నీలమ్మ, గోవింద్ అశోక్, శ్రావణ్ పట్వారి, జెకె నరసింహ, చేగుల్స్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బండ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ లు సురేష్ గౌడ్, కుమార్ గౌడ్, మాజీ వార్డు నెంబర్ బండ నరసింహ, బిఆర్ఎస్ నాయకులు శివ చారి, జంగిల్ కుమార, బంటారం కృష్ణ గౌడ్, ఎస్ శేఖర్ గౌడ్, బండి రమేష్, ఆర్ శివకృష్ణ గౌడ్, ఆర్ విజయ్ గౌడ్, మంగలి చంద్రమౌళి, వడ్ల శ్రీనివాస్ చారి, పెబ్బే సుధాకర్, జంగయ్య, అయ్యప్ప భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎండిన పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



నారాయణపేట మార్చి, 26,( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రోని పల్లి గ్రామంలో బుధవారం రైతులు సాగుచేసిన ఎండిపోయిన వరి పంటలను బుధవారం దన్వాడ మండల వ్యవసాయ శాఖ అధికారి రాజు నాయక్ , జూనియర్ అసిస్టెంట్ నరేష్ లు పరిశీలించారు. గ్రామంలో రైతులు ఎం నర్సింలు, హనుమంతు, మహేందర్, రాములు, ఆంజనేయులు నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగింది. నారాయణపేట జిల్లా కలెక్టర్ స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం అందేలా చూడాలని గ్రామ రైతులు అధికారులను కోరారు.

నగరనిజం
అక్షరనిజం నగరనిజం

27 గురువారం,మార్చి,2025

# నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు



మహేశ్వరం మార్చి 26 (నగరనిజం) :రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రాజగోపాల్ గౌడ్ ను మహేశ్వరం మండల యువమోర్చా అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్. బూత్ అధ్యక్షులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

- చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్



షాద్నగర్ ప్రతినిధి మార్చి 26 నగర నిజం : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, అన్నారు. నందిగామ మండల పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం, విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకొని దైవచింతన అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్ గౌడ్, చేగుర్ సింగిల్విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ సర్పంచులు రామన్న, వెంకట్ రెడ్డి, జేట్ట కుమార్, బండి రాజు నీలమ్మ, గోవింద్ అశోక్, శ్రావణ్ పట్వారి, జెకె నరసింహ, చేగుల్స్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బండ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ లు సురేష్ గౌడ్, కుమార్ గౌడ్, మాజీ వార్డు నెంబర్ బండ నరసింహ, బిఆర్ఎస్ నాయకులు శివ చారి, జంగిల్ కుమార, బంటారం కృష్ణ గౌడ్, ఎస్ శేఖర్ గౌడ్, బండి రమేష్, ఆర్ శివకృష్ణ గౌడ్, ఆర్ విజయ్ గౌడ్, మంగలి చంద్రమౌళి, వడ్ల శ్రీనివాస్ చారి, పెబ్బే సుధాకర్, జంగయ్య, అయ్యప్ప భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఏప్రిల్ 21,22 న శంషాబాద్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

- మహాసభలను జయప్రదం చేయాలని పానుగంటి పర్వతాలు పిలుపు
- అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ సదుపాయం కల్పించాలని పానుగంటి పర్వతాలు డిమాండ్



రాజేంద్రనగర్, మార్చి 26(నగరనిజం ప్రతినిధి):ఏప్రిల్ 21, 22 వ తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వేదికగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతాయని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు ప్రకటించారు. రెండు రోజులపాటు తలపెట్టిన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. మరోవైపు ఏ ఆధారం లేని అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎలైట్ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన పానుగంటి పర్వతాలు.... ఏప్రిల్ 21,22 తేదీల్లో రెండు రోజులపాటు శంషాబాద్ ఎలైట్ హోటల్ వేదికగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు వెట్టి చాకిరి అడుగడుగునా మోసాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగ్గ వేతనం లభించక శ్రమ దోపిడీకి గురవుతున్నాడని పానుగంటి పర్వతాలు వాపోయారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునే దిక్కే లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఇతర రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వలస వస్తున్న వలస కార్మికుల జీవితాలు మరింత దుర్భరంగా మారుతున్నాయని పానుగంటి పర్వతాలు వాపోయారు. ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను రాష్ట్రానికి తీసుకొస్తున్న గుత్తేదారులు కార్మికులకు పనికి తగ్గ వేతనం చెల్లించకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని పర్వతాలు ఆరోపించారు. అంతేకాకుండా నిర్ణీత పని వేళలు కాకుండా అధిక సమయం వలస కార్మికులతో పని చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. లేబర్ అడ్డాల వద్ద కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్న బడా బాబుల ను కఠినంగా శిక్షించాలని పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**● కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలి -పానుగంటి పర్వతాలు**

ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే అసంఘటిత కార్మికులకు తక్షణమే పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు పెన్షన్ సదుపాయం లేకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆయన వాపోయారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు తక్షణమే పెన్షన్ సదుపాయం కల్పించాలని పర్వతాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ తరుణంలో శంషాబాద్ వేదికగా ఏప్రిల్ 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో ఈ విషయాలను చర్చించడం జరుగుతుందని పానుగంటి పర్వతాలు వెల్లడించారు. ఈ తరుణంలో రెండు రోజులపాటు జరగనున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడానికి కార్మికుల కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నర్సింహారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్రగిరి, జిల్లా నాయకుడు అన్నపు ప్రభు పాల్గొన్నారు.

# ఆదిబట్ల ఎస్బిఐ ఎటిఎం దొంగతనం కేసు ఛేధింపు

## రూ. 29.69 లక్షలు అపహరణలో ప్రధాన నిందితుల అరెస్టు





రాచకొండ/నగరనిజం: రాచకొండ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన ఆదిబట్ల ఎస్బిఐ ఎటిఎం దొంగతనం కేసును పోలీసులు ఛేధించారు. కేసులో ప్రధాన నిందితులైన రాహుల్ ఖాన్, ముస్తఖీమ్ ఖాన్, వహీద్ ఖాన్, షకీల్ ఖాన్, మోహమ్మద్ సర్ఫరాజ్‌ను అరెస్టు చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు.

**● కేసు వివరాలు:**

మార్చి 2, 2025న తెల్లవారుజామున 1:55 గంటలకు ఐదుగురు దుండగులు తెలుపురంగు స్విఫ్ట్ కారులో రావిరాల ఎస్బిఐ ఎటిఎం వద్దకు వచ్చి, సిసిటివి కెమెరాలకు నల్లని స్ప్రే చేసి, ఎటిఎం క్యాష్ చెస్ట్‌ను గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి రూ. 29,69,900/- నగదు దోచుకెళ్లారు. ఉదయం 5:30 గంటలకు బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ ఫిర్యాదు మేరకు ఆదిబట్ల పోలీసులు కేసు నమోదు చేశారు.

**● పోలీసు దర్యాప్తు:**

రాచకొండ పోలీసు కమిషనర్ జి. సుధీర్ బాబు ఆదేశాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీ, నిందితుల మునుపటి నేర చరిత్ర ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ పరిశీలనలో నిందితులు రాజస్థాన్, హర్యానాకు చెందినవారిగా గుర్తించారు. స్విఫ్ట్ కారు (ఆర్. జె.17సీసీ 1310)పై నిఘా ఉంచగా, మార్చి 24న మళ్లీ హైదరాబాద్‌లో కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**● అరెస్టులు , స్వాధీనం:**

మార్చి 25న కొంగర కలాన్ వద్ద రాహుల్ ఖాన్, ముస్తఖీమ్ ఖాన్, వహీద్ ఖాన్, షకీల్ ఖాన్, మోహమ్మద్ సర్ఫరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 4 లక్షల నగదు, స్విఫ్ట్ కారు, గ్యాస్ కట్టర్, ఆక్సిజన్ సిలిండర్, మిగతా దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

**● నిందితుల మోసకళ తీరు:**

రాహుల్ ఖాన్, ముస్తఖీమ్ ఖాన్, రఫీక్ ఖాన్ గ్యాస్ కట్టర్‌తో ఎటిఎం మెషిన్‌ను కట్ చేసే నైపుణ్యం కలిగి ఉండగా, ఎటిఎం అలారమ్‌ను కట్ చేయడం, సిసిటివి కెమెరాలను మూసివేయడం, దొంగతనానికి నకిలీ వాహన నంబర్లు ఉపయోగించడం లాంటి వ్యూహాలతో ఈ దొంగతనాన్ని అమలు చేశారు. గతంలోనూ హైదరాబాద్, ఒడిశా, మహారాష్ట్రలో ఎటిఎం దొంగతనాల్లో నిందితులు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.

**● పోలీసు బృందం ప్రశంసలు:**

ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ఆదిబట్ల పోలీసు బృందాన్ని రాచకొండ కమిషనర్ అభినందించి, ప్రత్యేక నగదు బహుమతి ప్రకటించారు. కేసు పరిష్కారంలో సీసీఎస్, ఎస్ఓటీ, ఐటీ సెల్ బృందాలు కీలక పాత్ర పోషించాయి.






# సిసి రోడ్డు పనులు ప్రారంభంరూ, 20 లక్షలు మంజూరు



నారాయణపేట,మార్చు 26, ( నగర నిజం):నారాయణపేట నియోజకవర్గం లోని కోయిలకొండ మండలంలోని దమాయ పల్లి గ్రామంలో సీసీ రోడ్డును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది..ఈ సంధర్బంగా మండల నాయకులు మాట్లాడుతూ సీసీ రోడ్లను వేయడం ద్వారా పల్లెలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారి కృషి వల్ల కోయిలకొండ మండలానికి ఈ సంవత్సర కాలంలో 15 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,అలాగే ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు వేయాలని కోరారు.దీంట్లో భాగంగా రూ,20 లక్షల రూపాయలతో దమాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా రభీవరి ధాన్యం కొనుగోలు చేయాలి

- 128 వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.బుధ వారం కలెక్టరేట్ తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండ నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లా లో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ,ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఎ ఇ ఓ లు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి వరిదాన్యం తీసుకురావాలని, జిల్లా లో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దత్తు ధర ఎ గ్రేడ్ -2320/- లు, మరియు సన్న రకానికి అదనంగా క్వింటాళు కు రు. 500/- లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సాదారణ - 2300/- ప్రతి క్వింటలకు ఉంటుందని, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు , తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్ లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. 128 సెంటర్లలో ,జిల్లాలో ఒక లక్ష టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు.అలాగే గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి. యస్.ఓ మోహన్ బాబు , డి. యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు , వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి ,మార్కెటింగ్ అధికారి సారంగపాణి , ఆర్ టీ ఎ వెంకట్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ, ఏజెన్సి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు విడుదల

• జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిది మార్చి 26 నగర నిజం :తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం అమలు చేస్తూ మహిళా అభ్యునతికి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తుంది. మన వికారాబాద్ జిల్లా లో మొత్తం 10805 సంఘాలకు గాను ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు బ్యాంకు లింకేజి మరియు స్త్రీనిది ఋణాలకు రూ.20.35 కోట్ల రూపాయలు మంజూరి చేయడం జరిగింది.దీనికి మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తపరుస్తూ తెలంగాణా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలపడం జరిగింది. అదేవిధంగా మా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుపోవాలి

• కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ గుర్తింపు



నారాయణపేట, మార్చి 26,( నగర నిజం ):తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకుపోవాలని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న స్కీములన్ని ప్రజలకు అందజేయాలని ఏఐ సిసి తెలంగాణ ఇన్చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు.నారాయణపేట జిల్లాలో రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని నూటికి నూరు శాతం గెలిపించాలని కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి కి తెలపడం జరిగింది. ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో ఎవరైతే 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు సరైన గుర్తింపు దక్కేలా చూడాలని ప్రశాంత్ రెడ్డి కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో పలువురు డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# క్రీస్తు శేషులు కామ్రేడ్ ధర్మ బిక్షం.14వ. వర్ధంతి సందర్భంగా గిరి ప్రసాద్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు







జవహర్ నగర్ నగర నిజం న్యూస్ మార్చి 26 జహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా నివాళులర్పించారు ఇట్టి కార్యక్రమానికి కాప్రామండల అధ్యక్షులు దర్శనం యాదగిరి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిగా ఎక్స్ ఎంపీటీసీ తోటపల్లి శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరైనారు ఈ కార్యక్రమానికి గిరిప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి మోతే రాజేశ్వరి. గిరి ప్రసాద్ నగర్ సహాయ కార్యదర్శి కొండ .సత్యం.గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.స్వరూప నాయక్ ఏ ఐ టి సి కాపుర మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య. సీనియర్ సిపిఐ నాయకులు.కే కురుమయ్య గిరిప్రసాద్ నగర్ అధ్యక్షులు.లింగోజి.మహిళా సమైక్య కాపుర మండల కార్యదర్శి కొత్తపెల్లి కవిత ప్రచార కార్యదర్శి అనసూయ .మల్లిక తదితరులు పాల్గొన్నారు

# ఈశ్వర వీరప్పయ దేవస్థానం పునర్నిర్మాణం కోసం విరాళం అందజేత

• మాజీ జెడ్పిటిసి బల్సుపల్లి లక్ష్మికాంత్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 2లక్షల 52 వేల 369 రూపాయల విరాళం అందజేత



మార్చి 26,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం గర్భగుడి శిఖరములు పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.ఆలయాభివృద్ధి పనులకు కోసం కీర్తిశేషులు బల్సుపల్లి పెద్దరాంరెడ్డి,లక్ష్మీ దేవమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ జెడ్పిటిసి బల్సుపల్లి లక్ష్మీకాంత్ రెడ్డి,భారతి దంపతులు 2,52,369 రూపాయలు(రెండు లక్షల యాభై రెండు వేల మూడు వందల అరవై తొమ్మిది రూపాయలు)విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు స్వామి, ఆలయ చైర్మన్ బిసు నరసింహారెడ్డి, కుర్వ రాంపండు, కొండా గోవర్ధన్ రెడ్డి,ఉస్కిళ్ళ వెంకట్రాములు,జవహర్,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ధాన్యం సేకరణపై సమీక్ష సమావేశం





మేడ్చల్ మల్కాజిగిరి /నగరనిజం: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) కార్యాలయంలో అదనపు జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) డి. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన యాసంగి 2024-25 ధాన్యం సేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు, ధాన్యం సేకరణ కేంద్రాల ఇంచార్జ్‌లు, రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులకు రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా, వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. అలాగే, వరినూర్పిడి యంత్రాల యజమానులతో సమన్వయం చేసి, ధాన్యం సేకరణను క్రమపద్ధతిలో నిర్వహించాల్సిందిగా సూచించారు.అంతేగాక, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా ధాన్యం రవాణా కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సన్నవడ్లు మరియు దొడ్డువడ్లను వేరుచేసి ప్రత్యేక విభాగాలుగా ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో సన్నవడ్ల గని బస్తాలపై "ఏస్" అనే గుర్తును ఉంచాలని సూచించారు. అలాగే, ధాన్యం రిజిస్టర్లు ప్రత్యేకంగా నిర్వహించి, సన్నవడ్ల లోడును వేరుగా రైస్ మిల్లులకు పంపించాలన్నారు.రైస్ మిల్లుల యజమానులు సన్నవడ్లను ప్రత్యేకంగా నిల్వ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, రిజిస్టర్లను క్రమంగా నిర్వహించాలని తెలిపారు. రైతులు తమ ధాన్యం విక్రయించిన 48 గంటలలోనే వారి ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# దమ్మాయిపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం


• నారాయణపేట్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,శివకుమార్ రెడ్డిల సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు



మార్చి 26,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ మండలం దమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రవి కుమార్,రాజు నాయక్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను బుధవారం రోజు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి ల సహకారంతో ఒక సంవత్సరంలోనే సంవత్సరంలోనే తమ గ్రామంలో 15 లక్షలతో కూడిన సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీలకు బడ్జెట్ కేటాయించడం సంతోషకరమైన విషయమని, అదేవిధంగా రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో తీసుకువచ్చి మండలంలోని ఆదర్శ గ్రామంగా నిలుపుతామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్ గౌడ్, జినుగా రవి,నరసింహ రెడ్డి,రవి నాయక్,సత్యపాల్ రెడ్డి,శేఖర్, రామస్వామి,గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,బోయ ఆంజనేయులు,శివ కుమార్ గౌడ్, రవికుమార్,రాజు నాయక్ ,చెన్నయ్య ,రంగ,గౌస్ పాషా,బోయ పుల్లప్ప,పుల్లప్ప గౌడ్, మాధవులు,రమేష్,శ్రీను నాయక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# స్వామియే శరణమయ్యప్ప..! అయ్యప్ప స్వామి విగ్ర ప్రతిష్ట వేడుకల్లో హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

• ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్











షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 26 నగర నిజం నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ గిరిషన్ నాయర్, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్త సమాజం నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి నూతన దేవాలయం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, తదితరులు.. ఈ ప్రాంతంలో అత్యంత ఆధ్యాత్మిక కేంద్రంగా కొత్త సమాజం నిర్మించి ప్రారంభించడం శుభసూచకమని ఆలయ ప్రారంభోత్సవానికి సాక్షాత్తు కేరళ శబరిమల ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ కంఠారు రాజు వారి తంత్రి రావడం గొప్ప విశేషమని కొనియాడారు. భక్త సమాజం ఎంతో అపురూపంగా నిర్మించుకున్న అయ్యప్ప స్వామి దేవాలయం భక్తులకు ఎంతో సంతోషమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్రెడ్డి, అయ్యప్ప టెంపుల్ ఆలయ జనరల్ సెక్రెటరీ బంటారం సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ నరసింహ యాదవ్, కొత్తూరు మున్సిపల్ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మంజుల తులసి రామ్ నాయక్, మాజీ సర్పంచులు కావలి కృష్ణ, రజినిత వీరేందర్ గౌడ్, రాజు నాయక్, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు గబ్రు నాయక్, నవపేట్ రవీందర్ గౌడ్, చేగుర్ రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం రాజు గౌడ్, ఏం భాస్కర్ గౌడ్, ఎం యాదగిరి గౌడ్, పబ్బే శ్రీశైలం, పబ్బే రవితేజ, ఎల్ రవి గౌడ్, బుగ్గ సాలయ్య, వెంకట్ చారి, ఏద్దిరే శ్రీకాంత్ గౌడ్, మార్గం రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల గుర్తింపు కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు

హైదరాబాద్ /నగరనిజం : రాష్ట్రంలోని పని చేస్తున్న జర్నలిస్టులకు జారీ చేసిన గుర్తింపు కార్డుల (అక్రిడిటేషన్ కార్డులు) గడువును తెలంగాణ ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. ఈ కార్డుల గడువు 31.03.2025తో ముగియనుండగా, కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు ఏర్పాటైన ప్రత్యేక కమిటీ తన సిఫార్సులను ప్రభుత్వంకు అందించింది. ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది.ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు జర్నలిస్టులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, ప్రస్తుతం ఉన్న గుర్తింపు కార్డుల గడువును 01.04.2025 నుండి 30.06.2025 వరకు పొడిగిస్తున్నట్లు సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ ప్రకటించింది. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన తర్వాత, కొత్త మార్గదర్శకాల ప్రకారం జర్నలిస్టుల నుంచి కొత్త దరఖాస్తులు స్వీకరించి, తాజా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు ప్రత్యేక కమిషనర్ డా. ఎస్. హరీష్ తెలిపారు.

# వీరన్న గుట్టలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం



అబ్దుల్లాపూర్ మెట్ /నగరనిజం : వీరన్న గుట్టలోని షిర్డి సాయి నగర్ కాలనీలో సురక్ష సేవా సంఘం మరియు శ్రీ ధనలక్ష్మీ ఆప్టికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. సామాజిక కార్యకర్త సారిక కుమారుడు యశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ శిబిరంలో సుమారు 200 మంది వృద్ధులు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోగా, అవసరమైన వారికి ఉచిత శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్ హాజరై, వృద్ధులకు ఆరోగ్యంపై సూచనలు, సలహాలు అందించారు.కార్యక్రమంలో శ్రీ ధనలక్ష్మీ ఆప్టికల్స్ యాజమాన్యం రాజేష్ గౌడ్, సురక్ష సేవా సంఘం సభ్యులు, కాలనీ పెద్దలు నరసింహ, కోటయ్య, రవికుమార్, రమేష్ చారి, కెకె గౌడ్, సారిక, స్వరూప, గాయత్రి, సరిత, మౌనిక, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

27 గురువారం,మార్చి,2025

# మక్తల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి
- కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశం




నారాయణపేట,మార్చి 26( నగర నిజం )ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సీనియర్ నేతలు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమాంబి.చంద్రకాంత్ గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకోవాలని, అందుకు తగినట్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులు ఇప్పటినుంచి సంసిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనట్టుగా అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందేందుకు చర్యలు చేపడుతుందని అన్నారు. గత పదేళ్ళలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందాయని తెలిపారు. ప్రతి బూత్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి, పార్టీ బలోపేతం దిశగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించడం జరిగింది, కార్యక్రమంలో నాయకులు శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా

- టియుడబ్ల్యూజే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలి





చండూరు మార్చి 26 (నగర నిజం) జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా అని టి యు డబ్ల్యూ జే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ అన్నారు. బుధవారం స్థానిక రాజశ్రీ బ్యాంక్ ట్ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేసే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడి, సవాళ్లను ఎదర్కోవాల్సి ఉంటుందన్నారు. వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల ఇళ్ల స్థలాల విషయమై నివేదికలు అందించినట్లు తెలిపారు. భారతదేశంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం 70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక సంఘం టియుడబ్ల్యూజే – ఐజేయు అన్నారు. సంఘం ఆవిర్భవించిందే జర్నలిస్టుల సంక్షేమం కోసం అని, నాటి నుండి నేటి వరకు జర్నలిస్టులకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందించడం కోసం రాజీలేని పోరాటాలు చేసిన మొనగాని సంఘముగా నేడు ఈ సంఘం ఉన్నదన్నారు. నేడు జర్నలిస్టులకు అందుతున్న అక్రిడేషన్, ఆరోగ్య భీమా, ఇండ్ల స్థలాలు మొదలైన సంక్షేమ ఫలాలు కేవలం టియుడబ్ల్యూజే – ఐజేయు పోరాటాల ఫలితమేనని ఆయన తెలిపారు. ఇంకా పూర్తిగా జర్నలిస్టులకు , వారి కుటుంబాలకు యాజమాన్యాల నుండి రక్షణ లేకున్నా తమ సంఘం పోరాటాల ద్వారా జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలియజేశారు. తమ సంఘం ఇచ్చే పిలుపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్ని రకాల కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని అందుకు రాష్ట్ర సంఘం నుండి అన్నివేళలా అండదండలు ఉంటాయని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం. యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వి చంద్రశేఖర్ రెడ్డి, వి వెంకట్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల వంశీ, రాపోలు ప్రభాకర్, సంగేపు మల్లికార్జున్, నల్ల స్వామి, ఆడెపు శంకర్, సంగేపు మల్లేష్, రవీంద్ర చారి, ఆకుల రఘుమయ్య, ముత్యాలు, ముడుపు శ్యామ్ రెడ్డి, మహేశ్వరం సతీష్, వెంకన్న, నక్క శ్రీనివాస్, ఇదం గణేష్, జక్కల నాగరాజు, దోటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో డ్రైనేజీ అస్తవ్యస్తం ఎక్కడ చెత్త అక్కడే..

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామల ప్రజలు





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మారుతి 26 నగర నిజం : వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల గ్రామాల కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తిన జిల్లా స్థాయి అధికారులు సందర్శించిన స్థానికంగా ఉన్న అధికారుల నుంచి స్పందన కరువు అయ్యిందని ప్రజలు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్యం పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని తెలిపిన గ్రామపంచాయతీ అధికారులతో పాటు మండల అధికారులు కూడా గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. మండల పరిధిలోని జిల్లాస్థాయి అధికారులు పర్యటించి సమస్యలు పరిష్కరించాలని చెప్పినా నిధులు లేవని గ్రామస్థాయి అధికారులు చేతులెత్తేస్తున్నారు. అలాగే లింగంపల్లి గ్యాంగడ గొల్లగూడ పూలపల్లి తదితర గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, మురికి కాలువలో చెత్త పేరుకుపోయి, రోడ్లపైకి మురుగు నీరు రావడంతో గ్రామస్తులు అనారోగ్యానికి గురై హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నామని ప్రజలు మని పడుతున్నారు.లింగంపల్లి గ్రామంలో ఇళ్ల మధ్యలో పెంట కుప్పలు ఉండడంతో గ్రామాల ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. లింగంపల్లి గ్రామంలో జిల్లా స్థాయి అధికారులు పర్యటించిన ఫలితం శూన్యం గా మారడం విచిత్రంగా కనిపిస్తుందని తెలిపారు. పూలపల్లి గ్రామంలో నీటి సమస్య ఉందని రెండు నెలల నుండి సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని అన్నారు. ఫోన్ చేస్తే కొందరు ఎత్తి మరికొందరు ఎత్తకుండా ఏదో ఒక సాకు చెప్పి పక్కకు తప్పుకుంటున్నారు. ఇప్పటికైనా మండల అధికారులతో పాటు గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఫాస్టర్ పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని శాంతియుత ర్యాలీ.




ఖమ్మం : మార్చి 26, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం ఖానాపురం కెనాల్ వద్ద ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఫాస్టర్ పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని శాంతియుత ర్యాలీ ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మహాసేన ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం పై ఉన్న అనుమానాలను పర్యవేక్షించి ఏపీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు . క్రైస్తవులను చిన్నచూపు చూడడం తగదని , క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని , క్రైస్తవులను ఇబ్బందులకు గురిచేయడం మతోన్మాదులు మానుకోవాలని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మహాసేన పాస్టర్ అధ్యక్షులు మంద సంజీవరావు , ఇమాను యేలు సురేష్ జాన్ వెస్లీ అభిషేక్ జగన్ దానియేలు విలన్స్ యేషయ్య శరత్ పాల్ రవి కిరణ్ చిన్న దేవిడ్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఖమ్మం పట్టణం కార్పెంటర్స్ జేఏసీ ముగింపు సభ

- ఐక్యతను తెలుపుతున్న కార్పెంటర్స్ జేఏసీ మూడు సంఘాల సభ్యులు



ఖమ్మం : మార్చి 26, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం పట్టణంలో కార్పెంటర్స్ యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో ది 16/3/25 నుంచి జరుగుతున్న పది రోజుల సమ్మె కార్యక్రమం ముగింపు సభ స్థానిక మోతీ నగర్ లోని టి యం ఫంక్షన్ హాలులో జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పెంటర్స్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ నగరం లో పనిచేసే కార్పెంటర్ మేస్త్రీ ల సమస్యల పరిష్కారానికి , పని రేట్లు పెరుగుదలను కోరుతూ గడించిన పది రోజులుగా కార్పెంటర్ మేస్త్రీలు , జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెను పట్టణంలోని మూడు సంఘాల సభ్యులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్పెంటర్ మేస్త్రీలు , వర్కర్లు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు . కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి ధరల పెరుగుదలపై మూడు సంఘాలు ఏకాభిప్రాయానికి వచ్చారని , రాబోయే "కాలంలో పట్టణంలోని కార్పెంటర్ మేస్త్రీ ల సమస్యల పరిష్కరించడానికి అన్ని సంఘాలు కలిసి పనిచేయాలని నిర్ణయించారని తెలియజేశారు . ఈ సమ్మె కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పట్టణంలోని కార్పెంటర్ మేస్త్రి లకు , కార్పెంటర్ వర్కర్లకు , సహకరించిన ఇతర వృత్తి సంఘాలకు , ఇతర రాష్ట్ర కార్పెంటర్ సోదరులకు , ధన్యవాదాలు తెలియజేశారు . పెరిగిన ధరలను పటిష్టం గా అమలు చేసే విషయంలో కార్పెంటర్ మేస్త్రీలు కచ్చితంగా ఉండి అందరూ ఒకే ధరలు తీసుకోవాలని తద్వారా తమ ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ల జేఏసీ కన్వీనర్ శ్రీ బాణాల చిన్న వీరబ్రహ్మాచారి , కార్పెంటర్ మేస్త్రీలు వర్కర్స్ యూనియన్ ఖమ్మం అధ్యక్షులు శ్రీ ధోనోజు పాపచారి , ప్రధాన కార్యదర్శి శ్రీ దిగజర్ల వెంకన్న , కార్పెంటర్స్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షులు శ్రీ బాణాల వీరబ్రహ్మాచారి , ప్రధాన కార్యదర్శి శ్రీ సోమా నాగరాజు కుమార్ , ఖమ్మం పట్టణ కార్పెంటర్ దూగోడ మిషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ధోనోజు శ్రీనివాసాచారి , ప్రధాన కార్యదర్శి శ్రీ నాగాచారి మరియు ఇతర నిర్మాణ రంగం కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు .

# మిగిలిపోయిన నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఖమ్మం జిల్లా నిరుద్యోగ కళాకారుడు పోలూరి రాము



ఖమ్మం : మార్చి 26, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినటువంటి కళాకారులు కాలు గజ్జ పెట్టి కోసి గొంగళి వేసుకొని ఊరు ఊరు తిరుపతి ఉద్యమాలు చేసినటువంటి కళాకారులు ఈరోజు అన్నము రామచంద్ర అంటూ ఎన్నో బాధలు పడుతున్నారు . తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించినటువంటి కళాకారులు తెలంగాణ సాధించిన తర్వాత కళాకారులను కరివేపాకుల వాడుకుని వదిలేశారు . టిఆర్ఎస్ ప్రభుత్వంలో 550 మందికి సాంస్కృతి సారధిలో అవకాశం కల్పించారు . మిగిలిపోయినటువంటి కళాకారులు వేలమంది రోడ్డులో పడేయడం జరిగింది . గత ప్రభుత్వం 2014 నుండి ఈనాటి వరకు కళాకారులందరూ కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవీంద్ర భారతికి సాంస్కృత సారథ ఆఫీసు చుట్ట తిరుగుతూ అధికారుల చుట్టూ మంత్రులు చుట్టూ ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్న కూడా ఎవరు కూడా ఈ రోజు మటుకు స్పందించలేదు . ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మిగిలిపోయినటువంటి అన్యాయం జరిగిన కళాకారులకి 1000 నుండి 1500 మందికి సాంస్కృతి సారథులు ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇవ్వటం జరిగింది . అదేవిధంగా ఈనాటి గౌరవ డిప్యూటీ సీఎం గౌరవనీయుల శ్రీ భట్టి విక్రమార్క ఆనాటి సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు కలవడం జరిగింది . వారు కూడా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కళాకారుల ఆదుకుంటాము సారధుల అవకాశాలు కల్పిస్తామని మాట ఇవ్వటం జరిగింది . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కూడా 15 నెలలవుతుంది కానీ ఈ నాటివరకు కళాకారులకు ఎవరు కూడా మంత్రులు ఎమ్మెల్యేలు ఎవరు స్పందించట్లేదు నిన్న శాసనసభలో సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ పాల్వాయి హరీష్ అదే విధంగా శాసనమండలిలో గౌరవ మెదక్ ఎమ్మెల్సీ శ్రీ సుభాష్ రెడ్డి మాట్లాడటం జరిగింది . గౌరవ ఎమ్మెల్సీ కి , ఎమ్మెల్యే కి ఇరువురు కూడా ఖమ్మం జిల్లా నిరుద్యోగ కళాకారుల నుంచి వారికి ప్రత్యేక కళాభివందనాలు తెలియజేస్తున్నాము . ఇప్పటికైనా ప్రభుత్వం పెద్దలు స్పందించి నిరుద్యోగ కళాకారులకి ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ కళాకారులందరికి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము అని ఖమ్మం జిల్లా నిరుద్యోగ కళాకారుడు పోలూరి రాము అన్నారు .

# బోడా.శారద ను పరామర్శించి బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం : మార్చి 26, ( నగర నిజం బ్యూరో ): ఖమ్మం జిల్లా ,ఎదులాపురం మున్సిపాలిటీ, చిన్న తండా కి చెందిన బోడా.శారదా ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం మరియు 2000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఎళ్ల వేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.భాస్కర్, పూల్ సింగ్, కళ్లెం. శేశిరెడ్డి , భద్రు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ మహాసభ పేట జిల్లా యువజన ఉపాధ్యక్షుడిగా బాలరాజు



నారాయణపేట,మార్చి 26, ( నగర నిజం ): నారాయణ పేట జిల్లా కేంద్రంలో సీటిజన్ క్లబ్లో అఖిల భారత యాదవ మహాసభ నారాయణ పేట జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నారాయణ పేట జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు గా బాల్ రాజ్ యాదవ్ ఎన్నికచేయడం శుభ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గానికి, అలాగే రాష్ట్ర యువజన విభాగం కార్యవర్గానికి, అలాగే నారాయణ పేట జిల్లా కార్యవర్గానికి, అలాగే నారాయణ పేట జిల్లా యువజన విభాగం కార్యవర్గానికి, యాదవ సోదరులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఏ నమ్మకం తో నాకు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు గా నియమించారో అదే నమ్మకంతో మన యాదవ జాతీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి మన సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మన నారాయణ పేట జిల్లా లో యాదవ సోదరులు అనేక రకాలుగా వెనుక బడి ఉన్నారు.

# మాత వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్నం భోజనం



రంగారెడ్డి మార్చి 26 (నగరనిజం న్యూస్ ) సోడదాసి విజ్ఞాన్ పుట్టినరోజు సందర్భంగా బహదూర్ పల్లి మాత వృద్ధాశ్రమం లో ఉన్న వృద్ధులకు వారి తల్లితండ్రులు విజయసాగర్ జయలక్ష్మి హైల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు రాజు జీడిమెట్ల ద్వారా మతా వృద్ధాశ్రమం లో ఉన్న వృద్ధులకు మధ్యాహ్నం భోజనం అందించారు. ఇందుకు సహక రించిన సహకరించిన విజయసాగర్. కుమార్ హైల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ లూర్ధుజ్యోతి కాకుమాను లకు ధన్యవాదములు తెలిపారు.

# నందిగామ అయ్యప్ప స్వామీ దేవాలయాన్ని దర్శించుకున్న

- మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,







షాద్నగర్ ప్రతినిధి మార్చి 26 నగర నిజం  నందిగామ మండలంలోని నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, ఈ సందర్బంగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామీ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని స్వామీ వారిని కోరుకోవడం జరిగింది.నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శబరిమల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కంతారు రాజు వారు తంత్రి రావడం భక్తులకు ఎంతో సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మయ్య యాదవ్, హరి జీవన్, చెక్కల ఎల్లయ్య, బంటారం సుదర్శన్ గౌడ్, సిద్దాపూర్ ఎల్లారం శేఖర్ రెడ్డి, నవపేట్ శేఖర్ గౌడ్, అశోక్ గౌడ్ కుమార్ గౌడ్ మరియు  మాజీ జడ్పీ  వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, కొత్తూరు మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, ఈదులపల్లి మాజీ సర్పంచ్ శ్రావణ్ పట్వారి, నందిగా మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సౌత్ ఇండియన్ అసిస్టెంట్ మేనేజర్ సురేష్ బాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిల్ కుమార, బంటారం కృష్ణయ్య గౌడ్, వీరమోని శ్రీను, పులిమామిడి శ్రీశైలం గౌడ్, బైపాస్ చందు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# 27 నుంచి 4వ జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు




హైదరాబాద్ మార్చి 26 (నగరనిజం న్యూస్ ): తెలంగాణలోని ప్రతిష్టాత్మక గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 4వ కేఐఓ జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ 2025 మార్చి 27 నుంచి 29 వరకు జరగనుంది. ఈ ప్రతిష్మాత్మక ఈవెంట్ లో పురుషులు, మహిళల కోసం సీనియర్, అండర్ 21, పారా కరాటే కేటగిరీలను ప్రదర్శిస్తారు, దేశవ్యాప్తంగా 1,500 మందికి పైగా ఈ పోటీలలో పాల్గొంటున్నారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (కేఐఓ)కు అనుబంధంగా ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ ఈ 4వ కేఐఓ జాతీయ కరాటే చాంపియన్ షిప్ 2025ను నిర్వహిస్తోంది.ఈ ఛాంపియన్ షిప్ లో 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు పారా మిలటరీ జట్లు మొత్తం 49 విభాగాల్లో జాతీయ టైటిల్ కోసం పోటీపడుతున్నాయి. సాంకేతిక అధికారులతో కలిపి మొత్తం 1500 మంది సభ్యులు పాల్గొంటున్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఢిల్లీ ధూంధాం

- రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు కవులు కళాకారులతో దద్దరిల్లిన సభ






న్యూ డిల్లీ మార్చి 26 (నగరనిజం న్యూస్ ) రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని  డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు వందలాది కవులు కళాకారులతో ధూం ధాం సభ దద్దరిల్లినది  కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ ఆద్వర్యం లో ఈ కార్యక్రమం  జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా  రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య  బీద మస్తాన్ రావు  పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్  కలిశెట్టి అప్పలనాయుడు  హాజరైనారు. డాక్టర్ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ధూమ్ ధామ్  వందలాది కళాకారులచే  ఢిల్లీ జంతర్ మంతర్ దద్దరిల్లింది.ఈ సందర్బంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ  1921 లో ఇంప్రియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హెల్టాన్ యాంగ్  కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల  సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న  రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అతని ఫోటోలు ముద్రించుటకు పార్లమెంట్లో కొట్లాడుతానని  ఆయనే అన్నారు.  నాడు అంబేద్కర్ లేకుంటే  నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదు  ఆ మహనీయుని ఫోటో కరెన్సీ నోట్లపై ముద్రించుటకు ప్రధాని దృష్టికి తీసుకు వెళ్తానని అణగారిన వర్గాల  అంబేద్కర్ ఆశయ సాధనే మా లక్ష్యం అన్నారు.  బీద మస్తాన్ రావు  కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ యొక్క అంశాన్ని కరెన్సీ నోట్లపై  అంబేద్కర్ ఫోటో ముద్రించినప్పుడే  మన రాజ్యాంగాన్ని  గౌరవించినట్టు ఆత్మగౌరవం వర్ధిల్లుతుంది ఈ అంశంపై పార్లమెంట్లో మాట్లాడి కరెన్సీ నోట్లపై ముద్రించుటకు పార్లమెంట్లో మాట్లాడతామని  ఈ అంశంపై చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెలుతామని అన్నారు. డాక్టర్ ఏపూరి సోమన్న మాట్లాడితే  ఈ ప్రపంచంలో ఏ ఉద్యమమైన విజయం సాధించింది అంటే అది సాంస్కృతిక  ఉద్యమంధారనే సాధ్యమవుతుందని అందుకే కవి కళాకారులచే  దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు.  యొక్క కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ చైర్మన్ ఒకలాభరణం కృష్ణమోహన్  కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు ఆళ్ల రామకృష్ణ కవి కళాకారులు పొల్లాల వాణి రేలారే గంగా రామంచ భరత్  మల్లిక స్వరం మా పల్లె శంకర్ గట్టగల్ల  సంజీవ రాచకొండ రంగన్న గ్యాదరి యాకన్నా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ చేయాలి

- పార్లమెంటులో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య  డిమాండ్



న్యూ డిల్లీ మార్చి 26  (నగరనిజం న్యూస్ ): కేంద్ర ప్రభుత్వంలో 93 విభాగాలు ఉన్నాయని అలాగే 58 కేంద్ర మంత్రిత్వ శాఖలు ఉన్నాయని  కానీ నేటికీ కేంద్ర స్థాయిలో బిసి సంక్షేమ అభివృద్ధిని చూసుకోవడానికి ప్రత్యేక విభాగం లేదని పార్లమెంటులో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు.బీసీ ల జనాబాకన్న తక్కువ జనాబా ఉన్న  మైనారిటీ/మహిళలు వంటి అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని ఈ సందర్బంగా గుర్తు చేశారు. అంతే  కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు మరియు ఇతర తక్కువ ప్రాముఖ్యత లేని వ్యవహారాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నాయన్నారు. ఇటీవల మత్స్యకార మరియు సహకార శాఖను సృష్టించారు, కానీ, జనాభాలో 56% ఉన్న ల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం స్వచ్ఛనేయం అని, సమర్థనీయం కాదన్నారు. కేంద్ర స్థాయిలో ఉపాధి మరియు విద్య మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో 27% రిజర్వేషన్లు అమలు చేయబడుతున్నాయి మరియు జాతీయ కమిషన్ మరియు జాతీయ  కార్పొరేషన్ ఉన్నాయన్నారు.  ఇటీవల పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పడింది.  రిజర్వేషన్లు మరియు ఇతర సమస్యలపై అనేక చట్టపరమైన వివాదాలు ఉన్నాయి. ల రిజర్వేషన్లకు సంబంధించి అనేక సమస్యలు తరచుగా తలెత్తుతున్న విషయాన్ని ఈ సందర్బంగా కృష్ణయ్య  గుర్తుచేశారు.  పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌ల సబ్సిడీ రుణ పథకాలు మరియు అనేక రాష్ట్రాలు వంటి అనేక పథకాలు ల అభివృద్ధి కోసం ఉద్దేశించిన వివిధ పథకాలు మరియు కార్యక్రమాలను అమలు చేయడం కాబట్టి వాటి సరైన అమలు కోసం పర్యవేక్షణ అవసర మన్నారు.ఈ జంక్షన్‌లో ఈ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం అత్యవసరమనీ స్పష్టం చేశారు. ఇది మాత్రమే ఈ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధను సులభతరం చేస్తుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో  ల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రాలను పర్యవేక్షించడానికి మరియు సమన్వయం చేయడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ల కోసం ప్రత్యేక శాఖను కలిగి ఉన్నాయి, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో  ల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరమన్నారు.  లకు సంబంధించిన అనేక సమస్యలు మరియు వారి రిజర్వేషన్లు నేడు వెలుగులోకి వస్తున్నాయని,ఈ పరిస్థితులలో, గత కొన్ని దశాబ్దాలుగా ఆలస్యంగా ఉన్న ప్రత్యేక శ్రద్ధతో వేగవంతమైన అభివృద్ధి కోసం  ల అభివృద్ధి మరియు అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఒక శాఖను ఏర్పాటు చేయాలన్నారు.

# జన శిక్షణ సంస్థాన్ఆద్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానతో వృత్తి నైపుణ్య శిక్షణ

- శిక్షణ తీసుకున్న 1000 మంది మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం




వరంగల్  మార్చి 26 (నగరనిజం న్యూస్ ) హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో  జన శిక్షణ సంస్థాన్  ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు మహిళా పారిశ్రామిక ఉత్పత్తి ఎగ్జిబిషన్  జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నడిచే జన శిక్షణ సంస్థాన్  అక్షరాస్యులు, నిరక్షరాస్యులైన ప్రతి మహిళకు వృత్తి నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞాన%శీ% లో శిక్షణ ఇచ్చి మహిళలకు వ్యాపారాలు చేసుకోవడానికి  %జీూా% సంస్థ మద్దతు ఇస్తుంది అని  అన్నారు.మహిళల నాయకత్వంలో  వారి విజయాలను, లక్ష్యాలను సాధించి ఆర్థికంగా బలపడడం సాధించడంలో జన శిక్షణ సంస్థాన్  సహాయపడుతుందని అన్నారు. ప్రపంచంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం  ప్రతి సంవత్సరం మార్చి 8న  జరుపుకునే మహిళలు వరంగల్ జిల్లా మహిళలు మాత్ర%శీ% మార్చి 8 తో పాటు ఈ రోజు 26 మార్చ్ జరుపుకున్నారు అని అన్నారు. సుమారు 1000 మంది శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు, తరువాత జన శిక్షణ సంస్థాన్  ఉద్యోగులు మరియు బోర్డ్ మెంబెర్స్ ఆధ్వర్యంలో  రాంబాగ్ ప్రకాష్ గారికి సన్మానం చేసారు .ఈ కార్యక్రమంలో  జన శిక్షణ సంస్థాన్  వైస్ ఏచైర్మన్ డా " టి. శ్రీనివాస్ రఘు గారు బోర్డ్ మెంబెర్స్, టి పి సి సి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ సప్పిడి భాస్కర్,  కాస నర్సింహా యాదవ్, గోకర్ల లక్ష్మి నారాయణ, సిరిపురం నారాయణ, బాషా, తదితరులు పాల్గొన్నారు.




# యాదవ మహాసభ పేట జిల్లా యువజన ఉపాధ్యక్షుడిగా బాలరాజు



నారాయణపేట,మార్చి 26, ( నగర నిజం ):నారాయణ పేట జిల్లా కేంద్రంలో సీటిజన్ క్లబ్లో అఖిల భారత యాదవ మహాసభ నారాయణ పేట జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నారాయణ పేట జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు గా బాల్ రాజ్ యాదవ్ ఎన్నికచేయడం శుభ సందర్భంగా  అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గానికి, అలాగే రాష్ట్ర యువజన విభాగం కార్యవర్గానికి, అలాగే నారాయణ పేట జిల్లా కార్యవర్గానికి,  అలాగే నారాయణ పేట జిల్లా యువజన విభాగం కార్యవర్గానికి, యాదవ సోదరులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఏ నమ్మకం తో నాకు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు గా నియమించారో అదే నమ్మకంతో మన యాదవ జాతీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి మన సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మన నారాయణ పేట జిల్లా లో యాదవ సోదరులు అనేక రకాలుగా వెనుక బడి ఉన్నారు.

# మెదక్ నుండి వెల్దుర్తి వెళ్ళే రోడ్డును వెడల్పు చేయాలి

- అధికారులు స్పందించి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మించాలి.
- సిపిఎం ఆధ్వర్యంలో వెల్దుర్తి నుండి మెదక్ వరకు  పాదయాత్ర
- సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అజ్జమర్రి మల్లేశం



మెదక్ బ్యూరో/ నగర నిజం: వెల్దుర్తి నుండి మెదక్ వెళ్లే రోడ్డును వెడల్పు చేయాలని డబుల్ రోడ్డు గా నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 2 రోజుల పాదయాత్ర నిర్వహించడం జరిగింది. నిన్న వెల్దుర్తి లో ప్రారంభమై, ఈరోజు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముగిసింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, నిన్న ఉదయం ప్రారంభమైన పాదయాత్ర  ఆరెగూడెం,  ఉప్పులింగాపూర్, ఎద్దులపల్లి, కొత్తపల్లి, రామయ్య పల్లి, గ్రామాలు తిరుగుతూ, ఈరోజు ఉదయాన్నే బండపోసన్ పల్లిలో పాదయాత్రను ప్రారంభించి, శెట్టిపల్లి, బొల్లారం జానకంపల్లి, తిమ్మక్క పల్లి, పిల్లికోటియాల్ మీదుగా మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ప్రజల ద్వారా సేకరించిన సంతకాల సేకరణ పత్రాలు డిఆర్ఓ గారికి అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అజ్జమర్రి మల్లేశం మాట్లాడుతూ... సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వెల్దుర్తి నుండి మెదక్ వెడల్పు చేసి డబుల్ రోడ్డుగా నిర్మించాలని డిమాండ్ చేశారు. రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, ఈ రోడ్డు వెడల్పు చేయాలని గతంలో కూడా పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ఏమాత్రం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం యొక్క ఆలోచన ప్రతి మండలంలోని ముఖ్యమైన రహదారులను కలిసేటట్టు రోడ్లను రెండు వలసల రోడ్డుగా మార్చాలని ఆ రకంగా మెదక్ జిల్లాలో ఉన్నటువంటి రహదారులన్నీ ఉన్నప్పటికీ వెల్దుర్తి నుంచి మెదక్ జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి వెల్దుర్తి రోడ్డు మాత్రమే రెండు వరసల రోడ్డుగా మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం జాతీయ రహదారులు కలిపే ఇదే కాదు, ఒక మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాన్ని కలిపేటటువంటి రోడ్డు అని గుర్తు చేశారు. ఈ రోడ్డు వైపుగా ప్రజలు రోజు గ్రామాల నుంచి మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ప్రయాణికులు ఇబ్బంది పడడమే కాదు రోడ్డు ప్రమాదాలు జరిగే మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి ఉందన్నారు. ఈ రోడ్డు బాగా లేనందున ఆర్టీసీ బస్సులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా ప్రతిరోజు జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి వెళ్లడానికి ప్రయాణికులు రోజువారిగా వెళ్లడానికి, అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు.  పాలకులు ఈ రోడ్డుపై ప్రభుత్వానికి, ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకని ఆయన  ప్రశ్నించారు. పార్టీలు మారుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్నాయి ఎమ్మెల్యేలు మారుతున్నారు, అధికారులు మారుతున్నారు కానీ ఈ రోడ్డుకు మాత్రం మోక్షం రావడం లేదన్నారు. ఇప్పటికైనా వెంటనే మెదక్ నుండి వెల్దుర్తి వరకు వాయ శెట్టిపల్లి ఉప్పు లింగాపూర్ పిల్లికోటియాల్, రామయపల్లి ఏదులపల్లి, బండపోసంపల్లి  కొత్తపల్లి  మీదిగా ఉన్న రోడ్డును రెండు వరుసల రోడ్డుగా మార్చాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. వెల్దుర్తి నుండి మెదక్ వెళ్లే గ్రామాల ప్రజలు కూడా ఈ రోడ్డు సమస్యపై  ఆందోళనలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు  కోరింకల మల్లేశం, జిల్లా కమిటి సభ్యులు అజయ్, సంతోష్, వెల్దుర్తి మండల కన్వీనర్ గౌరీ, నాయకులు నరేందర్, అఫ్జల్, అశోక్, సాయిలు, శ్రీను, షౌకత్, లచ్చాగౌడ్, ప్రమీల యాదగిరి, నాగమణి, చౌకత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తూప్రాన్‌లో మైనంపల్లి హన్మంతరావుకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, మార్చి, 24.కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తాలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మైనంపల్లి హన్మంతరావు తూప్రాన్ మండలం యావాపూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి వెంకట్ రెడ్డి, పడాల్ పల్లి గౌతం గౌడ్, జీడిపల్లి గణేష్ గౌడ్, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ అఫ్సర్ భాయ్, కుమ్మరి రమేష్, గరిగే నర్సింగ్ రావు, బల్ రాంరెడ్డి, పోతరాజు దన్ రాజు తో పాటు సుమారు వంద కార్ల కాన్వాయ్ తో రాగా రహదారి పై ఒక పెద్ద ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

# యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం
- హెల్ప్ డెస్క్ ప్రారంభం పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్.




మెదక్ బ్యూరో : నగర నిజం: బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారు లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద జిల్లాలో యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత మండలాలు మరియు మున్సిపాలిటీలలోని సంక్షేమ వర్గాల జనాభా మేరకు యూనిట్లు మంజూరు చేయబడుతుందన్నారుఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు వయస్సు:వ్యవసాయేతర పథకాలకు 01.07.2025 నాటికి 21-55 సంవత్సరముల మధ్య వయస్సు, వ్యవసాయ మరియు వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 సంవత్సరముల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు

**• ఆదాయ పరిమితి: గురించి వివరిస్తూ**

గ్రామీణ ప్రాంతాల వారికి సంవత్సర ఆదాయం రూ. 1,50,000/- వరకు ఉండాలన్నారు. పట్టణ మరియు మున్సిపాలిటీ / నగర పంచాయతీ పరిధి వారికి సంవత్సర ఆదాయం రూ. 2,00,000/- వరకు ఉండాలని అదేవిధంగా. రేషన్ కార్డ్ లేకుంటే మీసేవ కేంద్రం ద్వారా జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం జత చేయవలెను. తెలిపారు.అవసరమైన పత్రములు: గురించి వివరిస్తూ1. ఆధార్ కార్డ్,2. రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం. కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ ఆవిర్భావం తరువాత జారీ చేసినవి). డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాలు) పట్టాదార్ పాస్ పుస్తకం (వ్యవసాయ పథకాలు). సదరం సర్టిఫికేట్ (దివ్యాంగులు). పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు8. సర్టిఫికెట్ (మండల స్థాయి కమిటీ ధృవీకరణ) ఉండాలన్నారు.రాయితీ వివరములు గురించి కలెక్టర్ మాట్లాడుతూస్వయం ఉపాధి పథకం యూనిట్ విలువ-50,000/-వరకు 100 శాతం సబ్సిడీ,.50,0001/- .1,00,000/- 90% సబ్సిడీ,.1,00,001/- .2,00,000/- వరకు 80 శాతం సబ్సిడీ,.2,00,00 .4,00,000/-వరకు 30% సబ్సిడీ/-వనరబుల్ గ్రూప్స్ అప్ టు ఒక లక్ష వరకు 90%,10% ఈ, ఎం, ఎఫ్ ఉంటుందన్నారు, మైనర్ ఇరిగేషన్ వాటికి 100% సబ్సిడీ ఉందన్నారు.

**• ఇతర నిబంధనలు: గురించి కలెక్టర్ వివరిస్తూ**

ఐదు సంవత్సరాల కాల వ్యవధిలో ఒక్క కుటుంబం నుండి ఒక్కరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరుకు అర్హులు. అని అన్నారు. మొత్తం యూనిట్లలో 25% మహిళలకు కేటాయించబడును. అని తెలిపారు.ఒంటరి, వితంతు మహిళకు ప్రాధాన్యం వస్తున్నట్లు పేర్కొన్నారు, దివ్యాంగులకు 5% రిజర్వేషన్లు ఉంటాయన్నారు.తెలంగాణ ఉద్యమం,వర్గీకరణ పోరాటంలో పాల్గొన్న అమరుల కుటుంబాల వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్ లైన్ దరఖాస్తు చివరి తేది,మండల స్థాయి కమిటీలు అర్హుల ఎంపికలు పూర్తి చేయుటజిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితాల పరిశీలన మరియు మంజూరీ రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయుట ఉంటాయన్నారు.

**• ఆన్లైన్ దరఖాస్తులు చివరి తేదీ**

05 -04-2025 ఉందని, మండల స్థాయి కమిటీ అర్హుల ఎంపికలు, ఏప్రిల్ 6 నుండి, మే 20 వరకు ఉంటాయన్నారు, జిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితా పరిశీలన మరియు మంజూరు మే నెల 21 నుండి మే-31 మే వరకు ఉంటాయన్నారు, రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల మంజూరు పత్రాలు జూన్-02, 2025 నుండి 9 జూన్ 2025 వరకు ఉంటుందన్నారుదరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్ లైన్ అప్లికేషన్ పూర్తయిన తదుపరి, అట్టి అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకొని గ్రామీణ ప్రాంత దరఖాస్తుదారులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయములో. సమర్పించాలన్నారు లేదా పట్టణ ప్రాంత దరఖాస్తుదారులు అయితే సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయములో సమర్పించగలరని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ టెలికాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్ ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి ఇతర శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇన్ఫోసిమెంట్, విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్ గౌడ్ కు ఎన్జీవో మెమొంటో అందజేత.

- కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై వాహనదారులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు.
- ఎన్జీవో జ్ఞాపకం అందజేసిన సీనియర్ జర్నలిస్ట్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ (ఎన్జీవో) శివ గౌడ్, బీసీ మెదక్ ఉమ్మడి జిల్ల జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్.



మెదక్ బ్యూరో / నగర నిజం: జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇన్ఫోసిమెంట్, విజిలెన్స్, ఐటీ, రోడ్ సేఫ్టీ అధికారిని కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, సీనియర్ జర్నలిస్ట్, కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో అధ్యక్షులు శివ గౌడ్, మీడియాతో మాట్లాడుతూ కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా రోడ్ సేఫ్టీ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా రోడ్ యాక్సిడెంట్లు నివారణలో భాగంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వాహనదారుల ప్రాణాలు కాపాడేందుకు ఎన్జీవో ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ, తదితర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ కు అవగాహన కార్యక్రమాలకు సహకారం అందించాలని జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్ కు వివరించడం జరిగిందని , కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో మెమొంటోను అందజేయడం జరిగిందని మీడియాతో తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ ఇమ్మాపురం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీ పోరాటం మరింత ఉదృతం చేస్తాం

- నేటినుండి గ్రామాల్లో ఫ్యూచర్ సిటీ కమిటీలు
- మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి



మహేశ్వరం మార్చి, 26 (నగరనిజం) :ఫ్యూచర్ సిటీ కోసం గ్రామ కమిటీలు ప్రకటించి మహేశ్వరం ఫ్యూచర్ సిటీ పోరాటం మరింత ఉదృతం చేస్తామని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని కర్నాటి మనోహర్ భవనంలో జేఏసీ కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి మహేశ్వరం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ గ్రామ కమిటీలు ప్రకటిస్తామని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుండి ఫ్యూచర్ సిటీ పోరాటాన్ని ఉదృతం చేసి ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం ప్రాంతాన్ని కల్పేంత వరకు జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో పోరాడతామని ఆయన తెలిపారు.మహేశ్వరం ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపితే కలిగే ప్రయోజనాల గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.పార్టీలకతీతంగా జేఏసీ కమిటీ సభ్యులు ప్రతి గ్రామంలో కమిటీలను బలపరిచి ఫ్యూచర్ సిటీ పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడారి జంగయ్య యాదవ్ కర్నాటి మనోహర్ ఎడ్మ మోహన్ రెడ్డి స్వర్ణగంటి సుభాష్, వర్కల యాదగిరి గౌడ్ దత్తు నాయక్, వణంపల్లి శ్రవణ్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఏస్, ఆ ర్ రెడ్డి



నారాయణపేట,మార్చు 26, ( నగరనిజం ): పేట జిల్లా లో ని మరికల్ మండల కేంద్రంలో ముస్లిం సోదరుల ఉపవాస దీక్ష లో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న నారాయణ పేట జిల్లా బి ఆర్ ఏస్ పార్టీ అధ్యక్షులు బి.ఆర్ ఏస్ ఆర్ రెడ్డి పాల్గొన్నారు. మరికల్ మండలం టిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు పేట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గౌని సురేఖ, సంపత్ కుమార్, రాజేందర్ గౌడు, మరికల్ మాజీ సర్పంచ్ గోవర్ధన్, శెట్టి వీర వసంత్ కుమార్, కానుగంటి నారాయణ, కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య,నాయకులు అచ్చు శ్రీనివాసులు, మతిన్ సెట్, అశోక్ కుమార్, అనిమిరెడ్డి, వెంకటేష్ గౌడ్, జగదీష్, కొండారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,ముస్లిం సోదరులు , నాయకులు పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్ సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు,






షాద్నగర్ ప్రతినిధి మార్చి 26 నగర నిజం నందిగామ మండల కేంద్రంలోని శ్రీశ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కొత్తూరు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ భవాని వేణు, నగర నిజం రిపోర్టర్ బంటారం బాలరాజు గౌడ్, హాజరయ్యారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఆయన, భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, “భక్తి, భగవంతుని మార్గంలో నడిపించే వెలుగు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సంపద, ఆరోగ్య భాగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నాను” అని పేర్కొన్నారు.ఇదే సందర్భంలో, శబరిమల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కంఠారు రాజు ప్రత్యేక పూజలు నిర్వహించడాన్ని భక్తులు సంతోషంగా స్వీకరించారు అని ఆయన అన్నారు. అయ్యప్ప భక్తులకు ఈ ఆలయం ఒక భక్తి కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప టెంపుల్ ఆలయ కమిటీ సభ్యులు జిల్లెల్ల బాల్రెడ్డి, బంటారం సుదర్శన్ గౌడ్, అశోక్ గౌడ్, కుమారస్వామి గౌడ్, ఎదిరి శ్రీకాంత్ గౌడ్, చేగూర్ రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్, ఎం రాజు గౌడ్, నవపేట్ రవీందర్ గౌడ్, నీరటి రవీందర్, బుయ్యని సతీష్ గౌడ్, మొగిలిగిద్ద రాఘవేందర్, గొల్లపల్లి రాజు, కొందరు రాజు గౌడ్, దేపల్లె శ్రీశైలం గౌడ్, బుయ్యని సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్ర ప్రతిష్ట వేడుకల్లో హాజరైన మాజీ ఎంపీపీ పిన్నిటి మధుసూదన్ రెడ్డి, కుటుంబ సభ్యులతో అయ్యప్ప స్వామి దర్శించుకున్నారు




షాద్ నగర్ ప్రతినిధి మార్చి 26 నగర నిజం నందిగామ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి తాజా మాజీ ఉప సర్పంచ్ హరిత తదితరు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి తన వంతు సహకారంగా 5 లక్షల రూపాయలకు పైగా నిన్ననే విరాళం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం పిన్నింటి మధుసూదన్ రెడ్డి హరిత దంపతులను అయ్యప్ప భక్త సమాజం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం చేస్తున్నందుకు గర్వంగా ఉందని మధుసూదన్ రెడ్డి తెలిపారు. అయ్యప్ప ఆలయం చారిత్రాత్మక కట్టడం అని ఇక్కడి ప్రాంతంలో ఇంత పెద్ద అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించడం ఆషామాసి విషయం కాదని భక్తులు పట్టుదల కృషితో శ్రమించి ప్రతి పైసా భక్తితో కూడగట్టి స్వామివారి ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయం అని అభినందించారు. అయ్యప్ప భక్తులు నియమనిష్టలతో స్వామిని కొలుస్తూ నిర్మించిన ఈ ఆలయం చిరకాలం పదిలంగా ఉంటుందని ఈ చరిత్ర ఎన్నటికీ మర్చిపోని ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుబంధమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్ గౌడ్,మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్నరసింహారెడ్డి, జయేందర్ రెడ్డి,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# పసుమామల జామా మసీద్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు




పెద్ద అంబర్ పేట్ ,పసుమామల, మార్చి ,26,(నగర నిజం) : పసుమామల జామా మసీద్ వెల్ఫేర్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మసీద్ పరిసరాల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి, భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఏటా ఇదే విధంగా ఇఫ్తార్ విందును నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇఫ్తార్ విందు కేవలం భోజన కార్యక్రమం మాత్రమే కాకుండా, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇది సమాజంలో ఐక్యతను చాటే గొప్ప అవకాశమని తెలిపారు. కుల మత భేదాలను మరిచి, సమూహంగా ప్రార్థనలు చేసి, సహజీవనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు ఇతర మతస్తులు కూడా పాల్గొని మత సామరస్యానికి చక్కటి ఉదాహరణగా నిలిచారు. పసుమామల ప్రాంతంలో ఇలాంటి వేడుకలు ప్రతి ఏటా నిర్వహించడం గర్వించదగ్గ విషయమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.




# సర్వేనెంబర్ 72లో అక్రమ నాపరాతి తవ్వకాలను ఆపాలి




- నిరుపేద రైతులకు న్యాయం చేపట్టాలి
- మల్కాపూర్ గ్రామానికి చెందిన తుకారం విజ్ఞప్తి

నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 26:వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 72 లో 18.22 ఎకరాల సీలింగ్ భూమిని జీవనోపాధి కోసం నిరుపేద రైతులకు 1990 లో ఇవ్వడం జరిగింది. కాగా, ప్రస్తుతం ఈ భూమిలో కొంతమంది అక్రమార్కులు ఏటువంటి అనుమతులు లేకుండానే, రాత్రి పగలు యదేచ్ఛగా అక్రమంగా నాపరాతి తవ్వకాలు జరుపుతున్నారని మల్కాపూర్ గ్రామానికి చెందిన తుకారం తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్, తాండూరు సబ్ కలెక్టర్, మైన్స్ ఏడి, తహసిల్దార్లకు ఫిర్యాదు చేసినా, న్యాయం జరగలేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ..అక్రమంగా నాపరాతి తవ్వకాలు జరగకుండా, నిరుపేదలైన రైతులకు న్యాయం చేపట్టాలని గ్రామానికి చెందిన తుకారం విజ్ఞప్తి చేశారు.

# రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి ఏర్పాటచేయాలి

- రజక జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కలెట్లపల్లి వెంకట్ డిమాండ్




హైదరాబాద్ మార్చి 26 (నగరనిజం న్యూస్ )ప్రభుత్వం రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండల ఏర్పాటచేయాలని ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కలెట్లపల్లి వెంకట్ డిమాండ్ చేశారు. బుదవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రజక ముఖ్య నాయకుల తో సమావేశం జరిగినది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో వైస్ చైర్మన్ గంపల్లా శ్రీనివాస్ తో కలిసి మాట్లాడారు. రజకుల ప్రధాన డిమాండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండల ఏర్పాటచేయాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. అలాగే ఉప్పల్ లో గత ప్రభుత్వం కేటాయించినటువంటి స్థలంలో రజక ఆత్మ గౌరవ భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా 42 శాతం బీసీల కేటాయించడం సంతోషం కానీ మా జనాభా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లో రజకుల వాటా రాజకులకు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో,వనపర్తి జిల్లా రజక సంఘం యువజన అధ్యక్షులు ఇటిక్యాల శ్రీకాంత్, శేఖర్ మర్రిపల్లి, రజక సంఘ కోశాధికారి తదితరులు పాల్గొన్నారు

# కర్రీ పాయింట్ యందు రెండు కిలోల ప్లాస్టిక్ కవర్లను పట్టుకోనీ 1000/- రూపాయల జరిమానా




మెదక్ బ్యూరో /నగర నిజం: తూప్రాన్ : పురపాలక సంఘ పరిధలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ ఏ రఘువరన్ , జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నే భాస్కర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు గార్ల ఆధ్వర్యంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వ్యాపార సముదాయాలపై తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో భాగంగా హై ఫై కర్రీ పాయింట్ యందు రెండు కిలోల ప్లాస్టిక్ కవర్లను పట్టుకోనీ 1000/- రూపాయల జరిమాన విధించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సోదర భావానికి రంజాన్ ప్రతీక

## - కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ -

- శంషాబాద్ (మం) నర్కూడలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు
- ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,పీసీసీ ఎస్సీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్
- గడ్డం శేఖర్ యాదవ్ కృషిని అభినందించిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్







రాజేంద్రనగర్, మార్చి 26(నగరనిజం ప్రతినిధి):పవిత్ర రంజాన్ పండుగ సోదర భావానికి ప్రతీక వంటిదని తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా హిందువులు ముస్లింలు అందరూ సోదర భావంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు ప్రతి ఏటా పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందును ఇస్తున్న శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కృషిని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎంతగానో ప్రశంసించారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా పీసీసీ ఎస్సీ ఎస్టీ సెల్ సీనియర్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లన సంజయ్ యాదవ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందును పురస్కరించుకొని ముస్లిం సోదరులకు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు జెల్లపల్లి నరేందర్, గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్ పండ్లు తినిపించి ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్... ప్రతి ఏటా ఖర్చుకు వెనకాడకుండా సోదర భావంతో ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కృషిని ఎంతగానో ప్రశంసించారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా ఐకమత్యంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు రంజాన్ పండుగ సోదర భావానికి ప్రతీక వంటిదని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. ప్రతి ఏటా ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్న గడ్డం శేఖర్ యాదవ్ ఉన్నత స్థితికి చేరుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆకాంక్షించారు. భారతదేశంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో జీవించాలన్నదే కాంగ్రెస్ పార్టీ అభిమతమని పీసీసీ ఎస్సీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్న గడ్డం శేఖర్ యాదవ్ కృషిని నరేందర్ ప్రశంసించారు. గడ్డం శేఖర్ యాదవ్ కు దేవుడు ఆశీస్సులు అందించాలని, భవిష్యత్తులో ఆయన ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

**● నేతలను ఘనంగా సన్మానించిన గడ్డం శేఖర్ యాదవ్**

ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు, పీసీసీ ఎస్సీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు నజీర్ బాయ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బంగారం కుమార్, గడ్డం మహేష్ కుమార్ యాదవ్, మాజీ ఎంపిటిసి తొంట గౌతమి అశోక్ తదితర నేతలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# జిల్లాలోని ఎకో పార్కు సందర్శించిన , వాకర్స్ కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 27:బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని మరికుంట లో గల అటవీశాఖ పరిధిలోని ఎకో పార్కుని జిల్లా కలెక్టర్, జిల్లా అటవీశాఖాధికారి కే ఏ వి ఎస్ ప్రసాద్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పార్కులోని 700 మీటర్ల వాకింగ్ ట్రాక్ పై నడుస్తూ పరిశీలించారు. నిత్యం పార్కుకి ఎంతమంది వస్తున్నారు, చిన్నారులకి పెద్దలకి ఎంత టికెట్ తీసుకుంటున్నారు అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం, పార్కు అభివృద్ధి సంబంధించి కలెక్టర్ అటవీశాఖాధికారికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్ కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని సూచించారు. నిత్యం పార్కుకి వచ్చే వాకర్స్ కి ఇబ్బందులు కలగకుండా ట్రాక్ ని పరిశుభ్రంగా నిర్వహించాలన్నారు. పార్క్ కు వచ్చేవారికోసం ఎంట్రెన్స్ వద్ద, ఇంకా పార్క్ లోని పలు ముఖ్యమైన ప్రదేశాల్లో ఫోటోగ్రఫీకి అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. ఎకో పార్కులోని చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంలో జంతువుల బొమ్మలు సహా ఇతర అదనపు ఆటసామాగ్రి ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీశాఖ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చనిపోయిన సురగౌని రాధమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్





కొల్లాపూర్ : నగర నిజం (మార్చి 227 ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వీపనగండ్ల మండల తూముకుంట గ్రామానికి చెందిన సురగౌని రాధమ్మ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని బుధవారం నాడు వారి ఇంటికి వెళ్లి వారి భర్త అయినా సురగౌని రామన్ గౌడ్ మాజీ సింగల్ విండో చైర్మన్ తూముకుంట ని సురగౌని మాధురి-కిరణ్ గౌడ్ మాజీ జెడ్పిటిసి వీపనగండ్ల సభ్యురాలు మరియు ఉదయ్ గౌడ్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## రాజాపూర్ గ్రామంలో తండ్రి- తల్లి కోల్పోయిన ఇద్దరి కుమారులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన

- కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్



కొల్లాపూర్ నగర నిజం (మార్చి 27 ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) కోడేరు మండలం రాజాపూర్ గ్రామంలోని బుధవారం నాడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కుటుంబం గతంలో తల్లి చనిపోయిన గత వారం రోజుల క్రితం తండ్రిని కోల్పోయిన ఇద్దరు చదువుకుంటున్న విద్యార్థులు బోల్లెద్దుల రాముడు సుగుణ మరణం అనంతరం తల్లిదండ్రులను కోల్పోయిన ఆదిత్య.హర్షవర్ధన్.చిట్టిబాబ వారి నివాసానికి వెళ్లి వారికి మనోధైర్యాన్ని కల్పించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోట్టినేని గోపాలకృష్ణ నాయుడు, లక్ష్మయ్య మాజీ సర్పంచ్ రాజాపుర్.పవన్.రాముడు.రాము.శివ తదితరులు పాల్గొన్నారు

## మహమ్మద్ సలీం భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన



- మెకానిక్ శ్రీను

వనపర్తి జిల్లా: నగర నిజం (మార్చి 27 ప్రతినిధి ఎర్రమను బాలరాజు) : వనపర్తి జిల్లా కేంద్రంలోని 22 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో బుధవారం నాడు మహమ్మద్ సలీం అనారోగ్యం తో మరణించడం జరిగింది. భౌతిక కాయనికి నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కి భరోసా ఇచ్చిన వనపర్తి 22 వ వార్డ్ నాయకుడు మెకానిక్ శ్రీను మరణించిన మహమ్మద్ సలీం పార్థివ దేహం కి 22 వ వార్డు నాయకులు మెకానిక్ శ్రీను వాజీద్ అలీఖాన్,అబ్దుల్ ఘని,రఫీ,సమీర్,ఆంజనేయులు, రాజు, చిరంజీవి తదితరులు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది

## అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న. చేగుర్ ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, బండోనిగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగుడం రాజు,



షాద్నగర్ ప్రతినిధి మార్చి 26 నగర నిజం నందిగామ మండలంలోని నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి చేగూర్, ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఆయన, భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, "భక్తి, భగవంతుని మార్గంలో నడిపించే వెలుగు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సంపద, ఆరోగ్య భాగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులకు భారీ ఎత్తున ఆలయంలో అయ్యప్ప స్వామి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, మాజీ వార్డు మెంబర్ పబ్బే శ్రీశైలం, బండోనిగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు యాదగిరి, మల్లేష్ గౌడ్, డాక్టర్ రాజు గౌడ్, టీచర్ పాండు, పవన్ గౌడ్, వైన్స్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మంగలి మురళి, తదితరులు పాల్గొన్నారు..

## అప్ప రెడ్డిగూడెం గ్రామంలో ఎనిమిదో వార్డులో సొంత ఖర్చుతో బోర్ వేయించిన బండి మాణిక్యం,





షాద్నగర్ ప్రతినిధి మార్చి 26 నగర నిజం నందిగామ మండల్ అప్పారెడ్డి గుడ గ్రామంలో బోరు నిర్మాణం పేదోల కన్నీటితో వచ్చిన కష్టాన్ని తెలిసిన మహారాజు తన బండి మాణిక్యం సొంత ఖర్చుతో 8 వార్డు కాలనీలో బోరు నిర్మాణం చేపట్టారు ఇలాంటి సమస్యలు ఎన్ని ఉన్నా నా సహా సహకారాలు గ్రామానికి అంకితం ఎప్పటికీ కష్టాలలో ఉన్న వారిని ఆదుకుంటానని మంచి పనులకు ఎప్పటికీ తోడు ఉంటానని ఎల్లవేళలా గ్రామానికి సేవలు చేయడానికి రాముని అడుగుజాడలో తాను కొనియాడారు. ఊరు వేసినందుకు ఎనిమిదో వాడు సభ్యులందరూ కలిసి తనకి కృతజ్ఞతలు తెలిపారు ఎప్పటికీ తన వెంట ఉంటూ తన రుణం తీర్చుకుంటామని కృతజ్ఞతలు తెలిపారు.


## అన్నదమ్ముల్లా కలిసి ఉండాలి - గడ్డం శేఖర్ యాదవ్

- 13వ ఏటా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్నట్లు ప్రకటన
- ప్రజల ఆశీర్వాదం తోనే తాను రాజకీయాల్లో రాణిస్తున్నట్లు ప్రకటించిన గడ్డం శేఖర్ యాదవ్









(నగరనిజం ప్రతినిధి): కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ యాదవ్ పిలుపునిచ్చారు. గడిచిన 13 ఏళ్లుగా తాను కుల మతాలకు అతీతంగా ప్రజలందరితో సోదర భావంతో మెలుగుతున్నట్లు చెప్పారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి శంషాబాద్ మండలం లోని నర్ఖూడ లో గడ్డం శేఖర్ యాదవ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన గడ్డం శేఖర్ యాదవ్... గడిచిన 13 ఏళ్లుగా తాను వరుసగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇస్తున్నట్లు ప్రకటించారు. దేవుడి ఆశీస్సులతోనే తాను గడిచిన 13 ఏళ్లుగా సోదర భావంతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్నట్లు చెప్పారు. దేశంలో కుల మతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో మెలగాలన్నదే తన అభిమతం అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు తనను ఆశీర్వదించడం వల్లనే నర్ఖూడ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ స్థాయి నుండి శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్థాయికి ఎదిగానని గడ్డం శేఖర్ యాదవ్ గర్వంగా ప్రకటించుకున్నారు. తన ఎదుగుదలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బంగారం కుమార్, సీనియర్ కాంగ్రెస్ నేతలు నజీర్ బాయ్, తొంట గౌతమి అశోక్, బండి శ్రీకాంత్ యాదవ్, మహమ్మద్ తాజ్ భాయ్, గడ్డం మహేష్ కుమార్ యాదవ్ తదితర నేతలు పాల్గొన్నారు.

## శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్క పోలీసు ప్రజలకు నమ్మకం పెరిగే విధంగా పనిచేయాలి

- ఐపీఎల్ బెట్టింగ్ ల పై ప్రత్యేక దృష్టి
- పట్టణాలలో శాంతి భద్రతలు ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి రావుల గిరిధర్ ఐపీఎస్





వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 27 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)వనపర్తి-బుధవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవేయులు పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్ ని ధరించి ఉండాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. డయల్ 100 ను విరివిగా వినియోగించుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్టేషన్ల పరిధిలో ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు,తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్న సమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికడుతూ ఉండాలన్నారు. ఇసుక అక్రమ రవాణ, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది , తదితరులు ఉన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముహూర్తం ఖరారు...





మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, మార్చి 26 :జగదభిరాముడు లోకాభిరాముడు శ్రీ సీతారామ చంద్రుల వారి కల్యాణ మహోత్సవానికి వేద బ్రాహ్మణులచే ముహూర్తం ఖరారు చేయడం జరిగింది. మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని రాములగుడి వద్ద బుధవారం రోజున కళ్యాణ మహోత్సవ సన్నాహక సమావేశాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేశారు. చైత్ర శుద్ధ నవమి ఆదివారం వచ్చే నెల 6న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగుతుందని పండితులు ఆత్రేయ శర్మ తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపల్ లోని వివిధ కుల సంఘాల పెద్దలు, పనిబాటల వారు, వ్యాపార వర్తక సంఘ నాయకులు, ప్రతినిధులు, కులాలకు మతాలకు అతీతంగా సమావేశంలో పాల్గొనడం జరిగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పనివార్లకు భక్తులకు పలువురు ప్రముఖులు అన్నదాన కార్యక్రమం, చల్లని నీటి సదుపాయాలను వివిధ సౌకర్యాలను దాతల ద్వారా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కళ్యాణ మహోత్సవంలో కుల సంఘాల వారు పని పాటల వారికి ముందుండి సహాయ సహకారాలను అందించాలని నవరాత్రి ఉత్సవాలను అద్భుతంగా కొనసాగించే విధంగా యువకులు దోహదపడాలని వారి యొక్క అభిప్రాయాలను తెలిపారు. ఇందులో మున్సిపల్ కమిషనర్ గణేష్, కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, మాజీ ఉప చైర్మన్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రవీంద్ర గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షులు, నాగరాజుగౌడ్, దుర్గరాజు యాదవ్, తాటి విట్టల్, మన్నె శ్రీనివాస్, సర్గల నరసింహులు, గజ్జల బిక్షపతి, శ్రీనివాస్ గుప్తా, రామాలయ కమిటీ ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో మెరిసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు





- నవోదయ విద్యాలయ ఫలితాల్లో 14 మందికి సీట్లు
- మరోమారు విజయకేతనం ఎగురవేసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్
- ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం విద్య ఒక్కటే
- చిన్నపిల్లలు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి
- గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం
- ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్
- యూనివర్సల్ కోచింగ్ సెంటర్ కు వెల్లువెత్తుతున్న అభినందనలు

ఇబ్రహీంపట్నం, మార్చి 26 ( నగరనిజం ) : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నవోదయ విద్యాలయ విడుదల చేసిన ఫలితాల్లో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్ తెలిపారు. మొత్తం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి 14 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల ఉచిత విద్యకు ఎంపికయ్యారని తెలిపారు. యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన ఎం.అక్షర, మైతిలి, శ్రీలక్ష్మిప్రియ, లాస్య, తేజశ్రీ, యష్విత, సాయిప్రణవి, కె.అక్షర, రోహన్ కుమార్, శ్రీకర్, సాయిచరణ్, అశ్విన్, అనిరుద్, కుషాల్ కుమార్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. నవోదయ విద్యాలయ ఫలితాల విడుదల అనంతరం బుధవారం ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో సీట్లు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎ బాలరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీరంతా కార్పొరేట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో పోటీపడి మరీ సీట్లు సాధించారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబడటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ పనిచేస్తుందని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే ఉద్దేశంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా నాణ్యమైన విద్యను తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో గత 6 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అధ్భుత రీతిలో విద్యార్థులను విజయకేతనం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఒక చక్కటి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో తక్కువ ఫీజుతో నవోదయ కోచింగ్ ను ఇస్తున్నట్లు వివరించారు. ప్రతి సంవత్సరం అత్యధిక సీట్లతో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ముంధంజలో దూసుకెళ్తుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నపిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా విద్యాభోధన కొనసాగుతుందని ఆయన వివరించారు. విద్యార్థులు మరింతగా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నవోదయ విద్యాలయ ఫలితాల్లో సీట్లు సాధించిన 14 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పేద విద్యార్థులను అన్ని విధాలా తీర్చిధిద్దుతున్నట్లు డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు. సీట్లు సాధించిన చిన్నపిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ సంవత్సరం నవోదయ, సైనిక్ తరగతులు జూన్ మొదటి వారం నుండి ప్రారంభవుతాయని తెలిపారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ' రణరంగంగా ' మారిన ఇండ్ల స్థలాల పోరాటం

- రామోజీ ఫిల్మ్ సిటీలో ఉద్రిక్తత
- రామోజీ గేటును బద్దలు కొట్టిన పేదలు
- రామోజీ ఫిల్మ్ సిటీలో ఇంటి స్థలాలు ఇవ్వాల్సిందే
- ఇంటి స్థలాల ఇచ్చేంత వరకు పోరాటం ఆగదు
- 10 వేల మందితో ఫిల్మ్ సిటీని దిగ్బంధిస్తాం
- పేదల ఇంటి స్థలాల్లో ఎర్రజెండాలు పాతుతాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ
- పేదలు, పోలీసులకు మధ్య యుద్ధ వాతావరణ
- సీపీఐ(ఎం) నేతలపై పోలీసులు లాఠీఛార్జి, అరెస్టులు
- నేడు జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆందోళనలకు పిలుపు










ఇబ్రహీంపట్నం, మార్చి 26 ( నగరనిజం ) : రామోజీ ఫిల్మ్ సిటీలో ఉద్రిక్తత చోటచేసుకుంది. రామోజీ ఫిలింసిటీ కబ్జా చేసిన పేదల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఛలో రామోజీ ఫిల్మ్ సిటీ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, ఇండ్ల స్థలాల పోరాట కన్వీనర్ పి.జగన్ నాయకత్వంలో పేదలు తమ ఇండ్ల స్థలాల్లోకి ర్యాలీగా బయలుదేరారు. దాంతో పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. ఆగ్రహానికి గురైన పేదలు ఒక్కసారిగా రామోజీ ఫిలింసిటీలోకి లబ్ధిదారులు, సీపీఐ(ఎం) నేతలు ఒక్కసారిగా గేటును బద్దలు కొట్టి తమ ఇండ్ల స్థలాల్లోకి దూసుకెళ్లారు. రామోజీ గోడలను సైతం సీపీఐ(ఎం) నాయకులు గేటును బద్దలు కొట్టారు. ఈ క్రమంలోనే పోలీసులు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, ఇండ్ల స్థలాల పోరాట కన్వీనర్ పి.జగన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, జగదీష్, నర్సింహ, జగన్, తదితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కొద్దిసేపు పేదలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను రామోజీ రావు ఆక్రమించాడని తెలిపారు. 2007 సంవత్సరంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని పోరాటం చేసిన ఫలితంగా 2007 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 189లో 12ఎకరాలు, 203లో 8ఎకరాల 4గుంటల భూమిని నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాలకు చెందిన 675 మంది పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టాలు ఇచ్చిందని తెలిపారు. దీనికి లేఅవుట్ నక్ష ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని నమ్మించి కొంతమంది లబ్ధిదారుల నుంచి ఇంటి పట్టాలను కూడా తీసుకున్నారన్నారు. గత 17 సంవత్సరాలుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరంతరం పోరాటం చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే 2022 నవంబర్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో కలిసి ధర్నా చేసిన సందర్భంగా రామోజీ యాజమాన్యం సర్వే నెంబర్ 189, 203లో ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమిని తమకు కేటాయిస్తే వేరే సర్వే నెంబర్లలో ఇంటి స్థలాల కోసం అవసరమైన 25 ఎకరాల అసైన్డ్ భూమిని రైతుల నుంచి కొనుగోలు చేయడానికి అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లిస్తామని రామోజీ వారు అప్పుడున్న కలెక్టర్ కి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రామోజీ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు వెంటనే లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు కానీ నేటి వరకు అటువంటి ప్రయత్నాలు ఏవి జరగడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన సర్వే నెంబర్లలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. సీపీఐ(ఎం) నాయకులకు కేసులు కొత్తేమీ కాదని చెప్పారు. ప్రజల కోసం జైలుకు వెళ్ళడానికి సైతం వెనుకాడబోమని తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం కొనసాగుతుందనీ చెప్పారు. పేదల భూములు పేదలకే ఇవ్వాలని అన్నారు. లేదంటే పదివేల మందితో రామోజీ ఫిల్మ్ సిటీని ఆక్రమించి పేదల ఇండ్ల స్థలాల్లో ఎర్రజెండాలు పాతుతామని హెచ్చరించారు. వెంటనే కలెక్టర్, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు స్పందించాలన్నారు. ఈ ఘటనలో ఇండ్ల స్థలాల పోరాట కన్వీనర్ పి.జగన్, మరో మహిళా సొమ్మసిల్లి పడిపోయారు. వీరిని ఇబ్రహీంపట్నంలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, సుమలత, డి.కిషన్, నర్సింహ, మండల కమిటీ సభ్యులు సిహెచ్ నరసింహ, ఎం ఆనంద్, ఏ నరసింహ, సీపీఐ(ఎం) నాయకులు గూడెం అశోక్, కరుణాకర్ రెడ్డి, మద్దెల శ్రీకాంత్, చరణ్, యాదగిరి, తదితరులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలిస్ స్టేషన్ కు తరలించారు.

# పారదర్శకంగా వాహనాల వేలం

- స్వచ్ఛందంగా పాల్గొన్న విక్రయదారులు
- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 నగర నిజం : వికారాబాద్ జిల్లా కేంద్రంలో పారదర్శకంగా, న్యాయమైన రీతిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం వేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలియజేశారు. బుధవారం నాడు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో వికారాబాద్లో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 148 వాహనాల బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలం కార్యక్రమంలో వదిలివేయబడిన లేదా గుర్తు తెలియని వాహనాలను నిబంధనల ప్రకారం వేలం వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, న్యాయమైన రీతిలో నిర్వహించబడిందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని న్యాయమైన ధరలకు వాహనాలను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించబడిందని చెప్పారు. ఈ వాహనాలపై ఎవరికైనా యాజమాన్య హక్కులు ఉంటే, వారు గతంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించబడిందని, నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేసిన తర్వాతనే వేలం చేపట్టినట్లు ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో వాహనాల వేలం కమిటీ ఛైర్మన్ జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు ,ఏఓ జోతిర్మని, ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు , వేలం క్రయదారులు పాల్గొన్నారు. వేలం విజయవంతంగా పూర్తిచేసి ఆదాయాన్ని సంబంధిత విభాగానికి అప్పగించడం జరిగింది.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE


# రైతులు రుణాలు సకాలంలో చెల్లించాలి

- రైతులకు పూర్తిస్థాయిలో ఫర్టిలైజర్ మందులు
- యాచారం పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి
- యాచారంలో పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం



ఇబ్రహీంపట్నం, మార్చి 26 ( నగరనిజం ) : పీఏసీఎస్ బలోపేతానికి రైతులు సహకరించాలని చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులు సకాలంలో రుణాలు అందించాలన్నారు. యాచారం పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘంలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వాయిదాలు చెల్లించాలని కోరారు. ఇప్పటికీ 45 శాతం రుణాలను వసూలు చేసినట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి రైతులంతా సహకరించాలన్నారు. రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యమని అన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే మరికొంత మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతులు ఇట్టి విషయాన్ని అర్థం చేసుకుని సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి సహకార సంఘం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. త్వరలోనే ఫర్టిలైజర్ మందులను పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. అనంతరం రైతులకు డ్రోన్ యంత్రం ద్వారా పంటల సాగుపై పిచికారి చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి రఘునాథ్, ఏఎంసీ డైరెక్టర్లు గులాం అక్బర్, మస్కు నరసింహ, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, లక్ష్మయ్య, మల్లారెడ్డి, సంఘం సీఈవో నాగరాజు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27, 28, 29 తేదీలలో జరిగే సంఘ క్షేమాభివృద్ధి కూడికలను విజయవంతం చేయండి



తట్టి అన్నారం/నగర నిజం: తట్టి అన్నారం ఆర్.కె నగర్ లోని ఆదివాసుల కాలనీ లో గల కృపా పెంతకోస్తు ప్రార్థన మందిరం లో చర్చి వ్యవస్థాపకులు పాస్టర్ ఆర్. సొలోమోను పాస్టర్ కె. కుమార్ గారు ఆధ్వర్యంలో ఈనెల 27, 28, 29 తేదీలలో సంఘ క్షేమాభివృద్ధి కూడికలు ఎంతో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంఘ క్షేమాభివృద్ధి కూడికలు ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ సంవత్సరం జరిగే సంఘ క్షేమాభివృద్ధి కూడకలు ముఖ్య అతిథులుగా మొదటి రోజు 27వ తేదీన షకీనా మినిస్ట్రీస్ చెన్నై పాస్టర్ కె.ఎస్ జాన్ బాబు గారు, రెండవ రోజు 28వ తేదీన గ్లోరియస్ మినిస్ట్రీస్ రామగుండం పాస్టర్ నిరీక్షణ్ గారు, మూడో రోజు 29 నాడు ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ పాస్టర్ బి.జెర్మియా గారు పాల్గొంటున్నట్లు తెలిపారు. కావున ఈ కుడికలకు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఆ యేసు ప్రభు దయవల్ల ప్రజలందరు బాగుండాలని ఆకాంక్షించారు.




# మల్లాపూర్ మైనార్టీ కాంగ్రెస్‌పార్టీ డిపార్ట్మెంట్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బడంగ్పేట్ మార్చ్ 26 (నగర నిజం)రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మల్లాపూర్ లో మైనార్టీ కాంగ్రెస్ పార్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతీ కులం, మతం విశ్వాసాలు, సంప్రదాయాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకే ఉందని గుర్తు చేశారు. కొన్ని పార్టీలు కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఆమె అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ప్రకృతి నియమాలు పాటిస్తూ... రోజా పాటిస్తారని పారిజాత నర్సింహారెడ్డి కొనియాడారు. ఈకార్యక్రమంలో బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు ఒంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు, ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి డెఫ్ బ్యాట్మెంటన్ పోటీల్లో సత్తాలిచాటిన బుర్చు గోపి




దిల్సుక్నగర్ మార్చ్ 26 (నగర నిజం) : జాతీయ స్థాయి డెఫ్ సీనియర్ ,జూనియర్, సబ్ జూనియర్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో కొత్తపేట కు చెందిన బూర్చు సురేష్, అనుష దంపతుల కుమారుడు మాస్టర్ బూర్చు గోపి బ్యాట్మెంటన్ లో జూనియర్ బాయ్స్ సింగిల్స్ అండర్ 18 లో బ్రౌంజ్ మెడల్, జూనియర్ మిక్స్ డబుల్ అండర్ 18 లో సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటాడు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన 2025 సంవత్సర ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డెఫ్ జాతీయ డెఫ్ సీనియర్, జూనియర్, సబ్–జూనియర్ స్పోర్ట్ ఛాంపియన్‌షిప్ లో తాను మెడల్స్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తానని, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు. నా విజయంలో కీలక పాత్ర పోషించిన నాగోల్ కు చెందిన బిబిబిఏ ఆర్ త్రి బ్యాట్మెంటన్ కోచ్ లకు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించాలి





బడంగ్పేట్ మార్చి 26 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం గుర్రం గూడా లో మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా లియోకేర్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి మహిళలకు మగ్గం వర్క్ బ్యూటిషన్, టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ని స్థానిక మాజీ కార్పొరేటర్ దడిగ శంకర్ ఆధ్వర్యంలో లియోకేర్ ఫౌండేషన్ చైర్మన్ లత, కో ఫౌండర్ జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ లత మాట్లాడుతూ 2021లో లియోకేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి దాదాపుగా 500 మందికి పైగా శిక్షణ, ఉపాధి కల్పించడం జరిగిందని, వృత్తిరీత్యా వచ్చే కష్టాలను ఎలా అధిగమించాలో ,కస్టమర్ అడిగే ప్రశ్నలకు ఓర్పుతో సహనంతో ఎలా సమాధానాలు తెలియజేయాలో పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనింగ్ కూడా అందజేశామని ఈ సందర్భంగా తెలిపారుఈ ఫౌండేషన్ డబ్బు కోసమో,పేరు కోసమో కాకుండా మహిళలు ఎన్నో కష్టాలను అధిగమించి స్వయం ఉపాధి పొందే విధంగా ట్రైనింగ్ కొరకు వస్తున్న మహిళల్లో వారి ప్రత్యేకతను గుర్తించి ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ట్రైనింగ్ ఇస్తూ ముందుకు వెళ్తున్నామని,ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటి నుండి కొంగరకలాన్, మీర్పేట్ బోడుప్పల్ నాదర్గుల్ బడంగ్పేట్ మరియు పలు ఏరియాలలో ఉచితంగా ట్రైనింగ్ అందజేస్తున్నామని తెలిపారు

NN NEWS
నగరనిజం